RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 85 పేజీలు: 08 మంగళవారం9 సెప్టెంబర్ 2025













## ఇట్లు.పెద్దమ్మలు-పెద్దనాన్నలు

మొదటి పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి పసునూరి.మాన్విక్ తమ్మునికి జన్మదిన శుభాకాంక్షలు దేవుని యందు భయభక్తులు కలిగి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తడుగుల.రాహుల్,మాతంగి.రిశ్విన్,ఆల్విన్, తడుగుల.శృతి,పసునూరి.లియోర,ఆమ్రుపాలి శుభాకాంక్షలు తెలియజేశారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం9 సెప్టెంబర్ 2025

# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ అభ్యర్థి, మహారాష్ట్ర ప్రస్తుత గవర్నర్ సి.పి రాధాకృష్ణన్, ప్రతిపక్ష పార్టీల ఉమ్మడి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్రెడ్డిలు బరిలో నిలిచారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పార్లమెంట్హౌస్లోని వసుధ రూమ్ నెంబర్ ఎఫ్ 101 లో పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికకు ఎలక్టోరల్ కాలేజీలో ఉన్న లోక్సభ, రాజ్యసభ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సాయంత్రం 6 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. అనంతరం ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి





## పుట్టినరోజు శుభాకాంక్షలు..




ప్రజా గొంతుక/ హనుమకొండమొదటి పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి పసునూరి.మాన్విక్ తమ్మునికి జన్మదిన శుభాకాంక్షలు దేవుని యందు భయభక్తులు కలిగి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.తడుగుల.రాహుల్,మాతంగి.రిశ్విన్,ఆల్విన్,తడుగుల.శృతి ,పసునూరి.లియోర,ఆమ్రపాలి శుభాకాంక్షలు తెలియజేశారు




# ఏఐ కేంద్రంగా తెలంగాణ

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో 'ఏఐ' సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ను ఏర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ 'డికన్ విశ్వవిద్యాలయం' ముందుకొచ్చింది.'ఏఐ, డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్ రంగాల్లో ప్రపంచానికి అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తెలంగాణ నుంచే అందించాలని లక్ష్యంగా పెట్టుకుని, ఆ దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీ సంయుక్తంగా నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఏఐ కోర్సులకు రూపకల్పన చేసి, ఇక్కడి యువతకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన శిక్షణనిస్తాయి. మన ఏఐ స్టార్టప్ సంస్థలు అంతర్జాతీయ మార్కెట్ లో తెలంగాణ బ్రాండ్ ను మరింత విశ్వ వ్యాప్తం చేసేలా ఆస్ట్రేలియా నిపుణులు మార్గదర్శకత్వం చేస్తారు ' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు

# గెలిచిన సోషల్ మీడియా....




## నిషేధాన్ని ఎత్తివేసిన నేపాల్

ప్రజా గొంతుక డెస్క్ సామాజిక మాధ్యమాలపై విధించిన నిషేధం ఎత్తివేస్తున్నట్లు నేపాల్ సోమవారం ప్రకటించింది. ప్రధాని కేపీ శర్మ ఓలీ నేతృత్వంలో సోమవారం రాత్రి క్యాబినెట్ అత్యవసర భేటీ జరిగింది. ఈ సమావేశంలో సోషల్ మీడియాపై విధించిన బ్యాన్ను ఎత్తివేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సమావేశం అనంతరం ఆ దేశ కమ్యూనికేషన్, సమాచార, ప్రసార శాఖ మంత్రి పృథ్వీ సుబా గురుంగ్ నిషేధం ఎత్తివేస్తున్నట్లు ప్రకటన చేశారు. 'జనరేషన్ జడ్' డిమాండ్ మేరకు సోషల్ మీడియా సైట్లను తిరిగి ప్రారంభించేందుకు సమాచార మంత్రిత్వ శాఖ సంబంధిత ఏజెన్సీలను సంప్రదించినట్లు వెల్లడించారు. మంత్రి ప్రకటన నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి దాటాక ఫేస్బుక్, ఎక్స్ (ట్విటర్), వాట్సప్ తదితర సైట్లు పనిచేయడం ప్రారంభించాయి. ప్రభుత్వం నిర్ణయం నేపథ్యంలో ఆందోళనకారులు నిరసన విరమించాలని మంత్రి కోరారు.

## పాల సరఫరాలో లోపంపై సీరియస్

ప్రజా గొంతుక డెస్క్ మహిళా శిశు సంక్షేమ శాఖ పనితీరుపై సచివాలయంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలు, పప్పు, మంచినూనె, స్నాక్స్, బాలమృతంలలో పాలు మినహా మిగిలినవన్నీ 98 శాతంపైగా సరఫరా అవుతున్నట్లు అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. పాలు మాత్రం గత నెలలో 58 శాతం మాత్రమే సరఫరా అయ్యాయని తెలిపారు. పాల సరఫరాలో లోపంపై మంత్రి సీరియస్గా స్పందించి పాలు సహా ఆహారం అందజేతలో ఆలస్యం, లోపాలు లేకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.



## హైదరాబాదుకు నీళ్లు తీసుకొస్తాం

# ఎవరడ్డొచ్చినా ప్రాజెక్టును పూర్తి చేస్తం




ప్రజా గొంతుక డెస్క్ గోదావరి జలాలను హైదరాబాద్ కు మల్లన్నసాగర్ నుంచి తీసుకురావడం లేదని.. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి తీసుకొస్తామని చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి.తాటి చెట్టులా పెరిగినా హరీశ్ రావుకు బుద్ధి పెరగలేదని ఫైర్ అయ్యారు. ఎల్లంపల్లి కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు.గండిపేటలో గోదావరి తాగునీటి పథకానికి సీఎం రేవంత్ం శంకుస్థాపన చేశారు. ఫేజ్ 2,ఫేజ్ 3 పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్.. హైదరాబాద్ నగర దాహార్తి తీర్చడానికే ఈ ప్రాజెక్ట్ చేపట్టామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాల చొరవ వల్లే హైదరాబాద్ ప్రజల దాహం తీరుతుందని చెప్పారు. ఎవరడ్డొచ్చినా మూసీ ప్రక్షాళన చేస్తామన్నారు. త్వరలో మహారాష్ట్ర సీఎంను కలిసి తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణంపై చర్చిస్తామని చెప్పారు. తుమ్మిడి హట్టి దగ్గర 150 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టి తీరుతామని.. రంగారెడ్డి,వికారాబాద్, చేవేళ్లకు సాగునీరందిస్తామన్నారు రేవంత్. కలిసి రావాలని..కడుపుల విషయం పెట్టుకోవద్దని సూచించారు. కాంగ్రెస్ పై కోపం ఉంటే తనతో కొట్లాడాలి కానీ అభివృద్ధికి అడ్డు పడొద్దని సూచించారు రేవంత్.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా



వినతిపత్రం అందజేత.వలిగొండ సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని ప్రధాన సమస్యలను రైతు సమస్యలను పరిష్కరించాలని సోమవారం వలిగొండ తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు అనంతరం తాసిల్దార్ దశరథకు కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి జిల్లా నాయకులు బోడ సుదర్శన్ ఎలగందుల అంజయ్య ఎల్లంకి మహేష్ బాలగోని సత్యనారాయణ నరిగె యాదయ్య చేకూరి పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ ఆధ్వర్యంలో, మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్:





సత్తుపల్లి. సెప్టెంబర్ 8, ప్రజా గొంతుకు న్యూస్ :సత్తుపల్లి పట్టణం.గాంధీనగర్ రోడ్డు నెం:12లో, సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో,నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని,మొక్కలు నాటిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ,ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని కోరారు. మండలం వ్యాప్తంగా 15 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటికే 2.8 లక్షల మొక్కలను గ్రామాలకు పంపించినట్లు తెలిపారు. అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 35 శాతం మొక్కలు నాటినట్లు తెలిపారు. జులై, ఆగస్టు మాసాల్లో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ఈ రెండు నెలల్లో వివిధ శాఖకు కేటాయించిన లక్ష్యాలను సాధించేలా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అలోచన బాగున్నా, ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని చెప్పారు. నాటిన ప్రతీ మొక్కను బాధ్యతగా సంరక్షించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. ,భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, ఏ యం. సి. చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నర్సింహా,అటవీ శాఖ అధికారులు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయుకులు,మాజీ వార్డు కౌన్సిలర్లు,కార్యకర్తలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డుపై బేటాయించిన రైతులు.

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు నిరసన. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 8: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో సోమవారం రైతులు రోడ్డుపై బేటాయించి రాస్తారోకో నిర్వహించారు. సుమారుగా 10,15 రోజుల నుండి రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం భారీ సంఖ్యలో రైతన్నలు బారులు తీరుతున్నారు. యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న చూసి చూడనట్టుగా, అధికారులు వ్యవహరించడం తీరుపై నర్సాపూర్ - తూప్రాన్ ప్రధాన రహదారిపై బైటాయించి రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. ప్రభుత్వం సరిపడ యూరియా సరాపరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో రాస్తారోకాను విరమింప చేశారు.



## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా,తాసిల్దార్ కు, వినతిపత్రం

# అందజేసిన సిపిఎం మండల కమిటీ సభ్యులు :మల్లూరి చంద్రశేఖర్

సత్తుపల్లి సెప్టెంబర్ 8, ప్రజా గొంతుకు న్యూస్ :రేషన్ కార్డులలో పేర్లు యాడింగ్ అయినా బియ్యం పోయరా: మల్లూరు చంద్రశేఖర్:సీపీఎం మండల కమిటి సభ్యులు, మాట్లాడుతూ,మూడు నెలలు గడిచిన డి.ఎస్.ఓ.అప్రూవ్ చేయరా,సీపీఎం ధర్నా,తహశీల్దార్ కు వినతి. రేషన్ కార్డులలో కొత్తగా వివాహాలు చేసుకున్న వారి భార్యల పేర్లు,పిల్లల పేర్లు యాడింగ్ అయినా ఆన్లైన్ లో పేర్లు నమోదైనట్లు చుయిస్తున్న రేషన్ దుకాణాలలో డీలర్లు బియ్యం మాకు అలాట్మెంట్ అవలేదని చెబుతూ%శీ% యాడింగ్ అయిన పేదలకు బియ్యం పంపిణీ చేయడం లేదని,మూడు నెలలుగా పేర్లు యాడింగ్ కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు ఖమ్మం జిల్లా కేంద్రంలోని డి.ఎస్.ఓ. కార్యాలయంలో అప్రూవ్ చేయకుండా తాత్సారం చేస్తున్నారని సీపీఎం మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ మీడియాకు తెలిపారు.అట్టి సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఖమ్మంజిల్లా వేంసూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి తహశీల్దార్ మాణిక్ రావు కు వినతిపత్రాన్ని ఇచ్చారు.ఆయన స్పందిస్తూ జిల్లా అధికారులకు తక్షణమే సమాచారం పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో: సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు,మండల నాయకులు డంకర శ్రీను, సాధు శరత్ బాబు,బూరుగు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# ధర్మసాగర్ మండల స్థాయి కళా ఉత్సవం

ప్రజా గొంతుక న్యూస్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండల స్థాయి కళా ఉత్సవం సెప్టెంబర్ 9వ తేదీ మంగళవారం ఉదయం 9:30 గంటలకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని టీచింగ్ లెర్నింగ్ సెంటర్ భవనంలో నిర్వహించబడనుంది. మండలంలోని అన్ని జిల్లా పరిషత్, ప్రభుత్వ రెసిడెన్షియల్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు ఈ కళా ఉత్సవంలో పాల్గొనవచ్చని మండల విద్యాధికారి డాక్టర్ రామ్‌ధన్ తెలిపారు.ఈ సందర్భంగా మ్యూజిక్ (సోలో, గ్రూప్), ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ (సోలో, గ్రూప్), నృత్యం (సోలో, గ్రూప్), విజువల్ ఆర్ట్స్ (సోలో, గ్రూప్), కథలు చెప్పడం, సాంప్రదాయక కథలు చెప్పడం వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం చదరంగం (చెస్) పోటీలు కూడా అదే ప్రాంగణంలోని సెమినార్ హాల్లో నిర్వహించనున్నట్లు పోటీల నిర్వహణ బాధ్యులు అయితా శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమం కోసం జరిగిన సన్నాహక సమావేశంలో డాక్టర్ రామ్‌ధన్ పాల్గొని సంబంధిత సూచనలు ఇచ్చారు.

# మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత, నాయుడు వెంకటేశ్వరావు ను, పరామర్శించిన మంత్రి తుమ్మల:







సత్తుపల్లి సెప్టెంబర్ 8, ప్రజా గొంతుకు న్యూస్ :నాయుడు వెంకటేశ్వరరావు, కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల.మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత నియోజకవర్గ కమ్మ సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరావు,తండ్రి నిన్న స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈరోజు ఉదయం నాయుడు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, స్వర్గీయ నాయుడు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల తో పాటు సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు,చల్లగుండ్ల కృష్ణయ్య.విద్యా సంస్థల అధినేత చలసాని సాంబశివరావు,పుర ప్రముఖులు నాయకులు,పాల్గొన్నారు.

# విలేఖరి: వేము మోహన్. చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి. దినకర కర్మ కార్యక్రమంలో, పాల్గొన్న డాక్టర్ :మట్టా దయానంద విజయకుమార్ :







సత్తుపల్లి సెప్టెంబర్ 8, ప్రజా గొంతుక న్యూస్ : సత్తుపల్లి నియోజకవర్గంలో,కల్లూరు మండలంలో, పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్.కల్లూరు మండలం.పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాదిరాజు అన్నం రాజు. తల్లి గార్రైన కీ"శే"రాలు మాదిరాజు సరస్వతి. దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కల్లూరు మండలం.లింగాల గ్రామానికి చెందిన కల్లూరు మండలం విలేఖరి వేము మోహన్.ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కల్లూరు మండలం. వాత్యా నాయక్ తండా కు చెందిన కాంగ్రెస్ నాయుకులు బానోతు శంకర్. తండ్రి గార్రైన బానోతు హుస్సేన్.నిన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో కల్లూరు ఏ.యం సి. చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# వరదల వెనుక అక్రమ కట్టడాల భూతం

స్థానికుల ఆందోళన ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 8/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో నివసించే వారికి ప్రతి వర్షాకాలం ఒక పీడకలగా మారింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చింతల చెరువు (రామ్‌నగర్ కుంట) పొంగిపొర్లడం వల్ల కాలనీ మొత్తం నీట మునిగింది. ఇళ్లలోకి వరద నీరు చేరి, రహదారులు మూసుకుపోయాయి. ఎన్‌కే నగర్ పంచాయతీ పరిధిలోనూ ఇదే పరిస్థితి.వరదల వెనుక అసలు కారణం ఏమిటి?ఈ సమస్యకు ప్రధాన కారణం అక్రమ కబ్జాలేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. చింతల చెరువు బఫర్ జోన్‌ను పూర్తిగా ఉల్లంఘించి షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర భారీ భవనాలను నిర్మించారని ప్రజలు చెబుతున్నారు. తెలంగాణ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ మరియు మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిబంధనల ప్రకారం, పెద్ద చెరువులకు కనీసం 30 మీటర్ల బఫర్ జోన్ ఉండాలి. కానీ ఇక్కడ ఆ నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కబడ్డాయి. దీంతో నీటి ప్రవాహం ఆగిపోయి, రోడ్లపైకి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం"వర్షం కురిసినప్పుడల్లా ఇళ్లు చెరువులుగా మారుతున్నాయి. పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని కాలనీవాసులు తమ బాధను వెల్లడిస్తున్నారు. ఈ సమస్యపై అధికారులకు పదేపదే ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేవని వారు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడినప్పుడు మాత్రమే అధికారులు వచ్చి తనిఖీలు చేసి, రోడ్లపై బందోబస్తు పెడుతున్నారు. వర్షం తగ్గిన తర్వాత సమస్యను పట్టించుకోవడం లేదని, ఈ ప్రక్రియ ప్రతిసారీ పునరావృతమవుతోందని స్థానికులు మండిపడుతున్నారు."భూకబ్జాలు తొలగించకపోతే సమస్యకు పరిష్కారం లేదు""బడా బాబులు కబ్జాలకు పాల్పడి సామాన్యుల జీవితాలను నాశనం చేస్తున్నారు. అక్రమ కట్టడాలను తొలగించకపోతే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదు" అని స్థానిక నాయకులు, ప్రజలు వాపోతున్నారు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, మండల అధికారులు, జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి, అక్రమ నిర్మాణాలను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించి, సాధారణ జీవితాన్ని గడిపేందుకు అవకాశం కల్పించాలని ప్రజలు వేడుకుంటున్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం9 సెప్టెంబర్ 2025

# కనీస సౌకర్యాలు లేక కోనరిల్లుతున్న తూటికుంట్లగ్రామం




ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో కనీస సౌకర్యాలు లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తూటికుంట్ల గ్రామ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు అనంతరం గ్రామపంచాయతీ ఆఫీసు ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు పాపినేని రామ నరసయ్య మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు లేక రాత్రి సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో పారిశుధ్య సమస్య బాగా పేరుకుపోయినదని, రోడ్ల వెంట పిచ్చి మొక్కలు బాగా పెరిగి ప్రయాణికులకు ఇబ్బందిగా ఏర్పడదని, వర్షాలు అధికంగా పడుట వలన గ్రామంలో అనేక చోట్ల నీరు నిలవండి వివిధ రకాల దోమలు పెరిగి ప్రజలు జ్వర పీడితులవుతున్నారని కావున గ్రామపంచాయతీ కార్యదర్శి ఈ సమస్యలపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ మధిర డివిజన్ కమిటీ సభ్యులు తుళ్లూరు రమేష్ మాట్లాడుతూ నిధుల లేమితో గ్రామంలోని పారిశుధ్య సమస్యల లాంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేకపోతున్నామని కార్యదర్శి అంటున్నారని అభివృద్ధి ప్రదాతలమని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు కనీస నిధులు కూడా మంజూరు చేయకపోవడం చాలా శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి బి. సురేష్ కి అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల పుల్లయ్య శాఖ కార్యదర్శి పాపినేని వెంకటరావు మాజీ వార్డు నెంబర్స్ కంచర్ల కృష్ణ ఫణితి బాలరాజు శాఖ సభ్యులు గుమ్మ శ్రీనివాసరావు గుమ్మ వెంకయ్య, పోలేటి సత్యం సాధినేని ప్రసాద్ కుదురుపాక వెంకటేశ్వర్లు మీరిగా పెద్ద గోపాల్ రావు ప్రజానాట్యమండలి నాయకులు కంకణాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా,తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి,పాలాభిషేకం.

సత్తుపల్లి సెప్టెంబర్ 8, ప్రజా గొంతుకు న్యూస్:సత్తుపల్లి నియోజకవర్గం,కల్లూరు మండలంలో,తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా, ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షలకు, సాధారణ మరణం లక్ష నుండి రెండు లక్షలకు, పెంచడంలో గాను, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ కి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి, దయానంద్,కి కల్లూరు కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్కే ఉస్మాన్, ఎస్.కె తురాబ్ అలీ, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, తాపి వర్కర్స్ సంఘం, మరియు విద్యుత్ వివిధ సంఘాల, ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది, తాపి వర్కర్ సంఘం అధ్యక్షులు వేల్పుల రవి, ఉపాధ్యక్షుడు మల్లాది బసవయ్య, ప్రధాన కార్యదర్శి, షేక్ మహబూబ్ అలీ, కోశాధికారి రాందాస్ మల్లికార్జున్, ఆర్గనైజర్, ఆశీర్వాదం, గౌరవ సలహాదారులు, ఎస్ కే జానీ, ఎం పిచ్చిరెడ్డి, బి రామదాసు, బాలస్వామి, మరియు విద్యుత్ కార్మికులు, హేమాలి కార్మికులు, అందరూ పాల్గొనడం జరిగింది.







# సైబర్ నేరాలకు అప్రమత్తతే ప్రధాన ఆయుధం



ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 8)ప్రస్తుత కాలంలో సాంకేతికతను వినియోగిస్తూ సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్న పరిస్థితుల్లో, మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ ప్రజలకు అప్రమత్తతే ప్రధాన రక్షణ అని ఒక ప్రకటనలో సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ%ా% ఇటీవల ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెట్ మోసాలు, యూపీఐ మోసాలు, లోన్ ఫ్రాడ్లు పేరుతో నకిలీ లాభాలను చూపించి, అమాయక ప్రజల కష్టార్జిత సొమ్మును దోచుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియా ద్వారా పంపే %ూాఖ% ఫైళ్లు డౌన్‌లోడ్ చేసుకుంటే, వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న కొత్త పద్ధతులు %-% ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ మోసం, నకిలీ వెబ్‌సైట్లు, స్టాక్ మార్కెట్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్‌లో నకిలీ ఆఫర్లు వంటి వాటిగా గుర్తించబడ్డాయి. ముఖ్యంగా యువత ఈ మోసాలకు ఎక్కువగా గురవుతున్నారని, మాయమాటలకు నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లలో, మొదట ఎక్కువ లాభాలు వస్తాయని చూపించి, ఒకసారి డబ్బులు పెట్టాక తిరిగి తీసుకోవాలని ప్రయత్నిస్తే ఇస్తారనే హామీ లేకుండా పోతుందని ఉదాహరణగా చెప్పారు. అలాగే సోషల్ మీడియాలో వస్తున్న పార్ట్ టైమ్ జాబ్ ఆఫర్లకు స్పందించకూడదని హెచ్చరించారు.ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే గోల్డెన్ అవర్‌లోనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కి లేదా డబ్ల్యూ డబ్ల్యూ .సైబరక్రైమ్.గోవ్.ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయడం ప్రతి బాధితుడి మొదటి కర్తవ్యమని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పండి

పంటలను ధ్వంసం చేసే చర్యలకు మానుకోవాలిసిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 8/ కొత్తగూడెం : అనాదిగా పోడు సాగుచేసుకొని బుక్కెడన్నం తింటున్న గిరిజన, గిరిజనేతర పోడు సాగుదారులపై అటవీ శాఖ అధికారులు జరుపుతున్న దాడులు, దౌర్జన్యాలకు స్వస్తి చెప్పి, పెదాలు స్వేచ్ఛగా సాగుచేసుకొనే వెసులుబాటు కల్పించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. వ్యవసాయ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, వలస ఆదివాసీలకు కులధృవీకరణ పాత్రలు అందించాలని డిమాండ్ చేస్తూ బికెఎంయు రాష్ట్ర శాఖ పిలుపులోభాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా పోడుసాగుదారులు, వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో పేదలు పోడుసాగు చేసుకొని పట్టెడు మెతుకులు తింటున్నారని, వీరి భూములు లాక్కొని మళ్లీ అడవిలో దుంపలు తినే స్థితికి తీసుకురావద్దన్నారు. అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూముల్లో కందకాలు తవ్వి, సాగులో ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ, మొక్కలు నాటి బలవంతంగా భూములు లాక్కునే చర్యలు పెదాలపై పాలకులు యుద్ధం ప్రకటించినట్లుగా స్పష్టమవుతోందని, ఈ చర్యలు మానుకోవాలన్నారు. పోడు వ్యవసాయం గిరిజనుల హక్కని, ఈ హక్కును లాక్కునే చర్యలు మానుకొని అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందుకున్న పోడురైతుల భూములను సైతం లాక్కుంటూ అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గిరి చేస్తున్నారని, ఈ విధానం సరైందికాదన్నారు. ఉపాధి పథకాన్ని 200 రోజులకు పెంచి రోజుకు రూ.700ల కూలి చెల్లించాలని, సమగ్ర కేంద్ర వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, ఇండ్లు లేనిపెదాలకు పక్కా గృహాలు మంజూరు చేయాలనే కార్మికుల డిమాండ్ న్యాయమైనదని తక్షణమే వాటి అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి దశాబ్దాలక్రితం ఈ జిల్లాకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలకు ఎస్టీ ధ్రువపత్రాలు మంజూరి చేసి, సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచందర్ రావు, రేసు ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సభ, ధర్నా కార్యక్రమంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఎండి యూసుఫ్, పేరాల శ్రీనివాస్, అనంతనేని సురేష్, జి రామకృష్ణ, సాప్క నాగేశ్వరరావు, సుంకిపాక ధర్మ, విజయ్, కొమరం హన్మంతరావు, బొర్రా కేశవరావు తదితరులు పాల్గొన్నారు.






# సిపిఎం రూరల్, కమిటీ ఆధ్వర్యంలో,విద్యుత్ పోరాట అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ 25 వ వర్ధంతి :

సత్తుపల్లి సెప్టెంబర్8, ప్రజా గొంతుక న్యూస్ : విద్యుత్ పోరాట అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ 25 వ వర్ధంతి సిపిఎం సత్తుపల్లి రూరల్ మండలం%% కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి రావి వీర వెంకయ్య భవనంలో బండి వేలాద్రి అధ్యక్షతన జరిగింది. ఈ వర్ధంతి సభలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యుత్ సంస్కరణల, ప్రపంచ బ్యాంకు వ్యతిరేక పోరాటంలో 2000 ఆగస్టు 28 నాడు తీవ్రంగా గాయపడి సెప్టెంబర్ 8 నాడు చికిత్స పొందుతూ మరణించిన కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణకు 25వ వర్ధంతి సందర్భంగా విప్లవ జోహార్లు . ఆ పోరాట%ఎ% స్ఫూర్తి, త్యాగం వృధా కాలేదు అన్నారు. ఈరోజు విద్యుత్ రంగం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నదంటే, ప్రైవేటుపరం కాకుండా ఉందంటే అందుకు కారణం ఆ మహత్ర పోరాటమే అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందరావు, కావూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, ఆంగోతి చిట్టెమ్మ, సీతామహాలక్ష్మి, రమాదేవి, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

# గోడ గడియారాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలం సిరిపురం గ్రామంలో బట్టి విక్రమార్క ఫోటోతో ముద్రించిన గోడ గడియారాలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి అందజేస్తూ ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరించటం జరిగినది. ఈసందర్భంగా గోడ గడియారాలు అందుకున్న వారు బట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమం లో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి మండల నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు వనమా పిచ్చయ్య కంభంపాటి సునందరావు పైడిపల్లి ముసలయ్య నబి సాహెబ్ మిరియాల విశ్వనాథం షేక్ అబ్బాస్ షేక్ నాగుల్ గంగవరపు రాము మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కనకపూడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం.

అందజేసిన లచ్చిరెడ్డి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పరి ఆంజనేయులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 8: మెదక్ జిల్లా. శివంపేట మండలం,నవాబు పేట్ గ్రామానికి చెందిన బంగారి నాగరాజు ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.అకాల మరణం విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని మృతుడి కుటుంబానికి లచ్చిరెడ్డి గూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువ నాయకులు ఉప్పరి అంజన్న ముదిరాజ్ తన సొంత నిధుల నుండి తక్షణ ఆర్థిక సహాయం 5,000 వేల రూపాయలు వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపి, మనోధైర్యాన్ని కల్పించి లచ్చిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన మిత్రబృందం శాగ సుధాకర్ రెడ్డి, బండ నాగరాజు, ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవాబు పేట్ గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# కరెంటు షాక్ తో యువకుడు మృతి

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్ )సెప్టెంబర్ 8:మల్దకల్ మండలం నాగర్ దొడ్డి గ్రామ శివారులో ఐజ గ్రామం ప్రవీణ్ గౌడ్ తండ్రి శ్రీను గౌడ్ (24సంవత్సరాలు) నాగర్ దొడ్డి లో నాలుగు ఎకరాలు తన వ్యవసాయ పొల%శీ%లో తీగ తెగినది అని ట్రాన్స్ఫారం అఫ్ చేసి పని చూసుకొని తరవాత మళ్ళీ ట్రాన్స్ఫర్మర్ ఆన్ చేయడానికి వెళ్లగా ఈ రోజు మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో ప్రమాదవశత్తు కరెంటు షాక్ కొట్టి చనిపోయాడు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గద్వాల్ హాస్పిటల్ కు తరలించారని సమాచారం.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంధీ చర్యలు :మంత్రి తుమ్మల.

సత్తుపల్లి, సెప్టెంబర్ 8,ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి, మండలం,యూరియా పంపిణీలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బంధీ చర్యలు మంత్రి తుమ్మల.క్యూ లైన్స్ తోపులాటలు లేకుండా రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు.ప్రభుత్వ చర్యలపై అన్నదాతల హర్షం.యూరియా పంపిణీలో క్యూ లైన్స్ తోపులాటలు లాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు సజావుగా యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు.గత కొద్ది రోజులుగా యూరియా పంపిణీలో తలెత్తిన సమస్యలు పునరావృతం కాకుండా రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టాలని మంత్రి తుమ్మల ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 500 రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ చేపట్టారు.రైతులకు ముందుగానే టోకెన్లు జారీ చేసి క్యూ లైన్లు లేకుండా తోపులాటలు వాగ్వివాదాలు లేకుండా యూరియా పంపిణీ సజావుగా సాగుతుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీ పై మంత్రి తుమ్మల ఆదేశాలతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అగ్రికల్చర్ డైరెక్టర్ గోపి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.రైతు వేదికల వద్ద యూరియా పంపిణీ మొదటి రోజు ఎలాంటి ఆందోళనలు లేకుండా సజావుగా సాగుతుండటంతో అదే పద్ధతిలో పకడ్బందీగా యూరియా పంపిణీ చేయాలని మంత్రి తుమ్మల అధికారులకు దిశానిర్దేశం చేశారు.జియో పాలిటిక్స్ వల్ల యూరియా ఇంపోర్ట్ లేకపోవడం ,దేశీయంగా ఉత్పత్తి డిమాండ్ కు తగ్గట్టు లేకపోవటం వల్ల తెలంగాణ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో యూరియా సరఫరాలో కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ మంత్రి తుమ్మల తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో ఆగస్ట్ లో అదనంగా నలభై వేల మెట్రిక్ టన్నుల యూరియా తెచ్చుకున్నామని ఇక మీదట ప్రతి రోజు పది వేల మెట్రిక్ టన్నుల యూరియా వివిధ కంపెనీలు సరఫరా చేసేలా సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి తో యూరియా సరఫరా మెరుగు పడిందని మంత్రి తుమ్మల తెలిపారు.కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థంతో యూరియా పంపిణీ కేంద్రాల వద్ద కావాలని ఆందోళనలు చేసి రేవంత్ ప్రభుత్వాన్ని బదనం చేయాలనే దిగజారుడు రాజకీయం చేస్తున్నారని రైతులు వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల కోరారు. రైతులకు ప్రజా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేశారు.









# ప్రజావాణి కార్యక్రమంలో 13 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 8)మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ రోజు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 13 ఫిర్యాదులను ఎస్పీ గారు నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. కొన్నింటిపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారుచట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు.శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని చెప్పారు.



# ఇందిరమ్మ గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలీ

ప్రజా గొంతుక( మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 8)ఈవారం 378 లబ్ధిదారులకు 03 కోట్ల 88 లక్షల రూపాయలుఎకౌంట్లో జమటేక్మాల్ మండలంలో దన్నూరా గ్రామంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి నీపరిశీలించారు. మండలంలో 474 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా వివిధ దశలలో పురోగతిలో ఉన్నవని తెలిపారు. త్వరితగతిన ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఒడి ఒడిగా బిల్లులు మంజూరు అవుతున్నాయి అని తొందరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వారంలో జిల్లా వ్యాప్తంగా ఈ వారం 378 లబ్ధిదారులకు గాను 3 కోట్ల 88 లక్షలు బిల్లులు జమ చేయడం జరిగింది అన్నారు , ఇల్లు బేస్మెట్ లెవెల్ కు వస్తే లక్ష రూపాయలు, రూఫ్ లెవెల్ మరొక లక్ష, స్లాబ్ పూర్తి చేసుకుంటే రెండు లక్షలు, పరిపూర్ణంగా ఇల్లు పూర్తయిన పక్షంలో లక్ష రూపాయలు మొత్తం 05 లక్షలువిడతల వారీగా ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు ముందుగా అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా మెనూ అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొన్నారు. హాజరు శాతం పెరగాలని ప్రతి ఒక్కరూ పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు.




# రైతులు అందరికీ యూరియా సకాలంలో పంపిణీ చేస్తారు

రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలోగల దెందుకూరు సొసైటీ నందు యూరియా అమ్మకాలను పరిశీలించిన మధిర రూరల్ ఎస్సై లక్ష్మి భార్గవి ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ దెందుకూరు సొసైటీ తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నందున యూరియాను తెలంగాణ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు ఎవరైనా తీసుకువెళ్లినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే రైతులందరూ క్యూ పద్ధతి పాటించి సొసైటీ వారికి సహకరించాలని కోరినారు. అలాగే సొసైటీ సి ఇ ఓ నెలకుదుటి వెంకటేశ్వరరావుతో మాట్లాడుతూ రైతు యొక్క ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని యూరియా కట్టలు పంపిణీ చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండల పట్టణ బిఆర్ఎస్ పార్టీ యూత్ మరియు సోషల్ మీడియా సమావేశం






ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువజన మరియు విద్యార్థిసంఘ నాయకులతో సోషల్ మీడియా వారియర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి పేరుతో యువతను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, బిఆర్ఎస్ పార్టీనే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్షా అని కమల్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా వారియర్స్ మరియు యూత్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తాము అని చెప్పి జాబ్ క్యాలెండర్ ప్రకారం ప్రతినెల నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇస్తామని చదువుకుంటున్న యువతులకు స్కూటీలు ఇస్తాము అని ఇలా ప్రతి రంగాన్ని మోసం చేసింది అని ఈ విషయాన్ని యువతకు నిరుద్యోగులకు గ్రామ గ్రామాన తెలియపరిచి ముఖ్యంగా యువతులకు నిరుద్యోగులకు చేసిన మోసం గురించి తెలియజేస్తాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధిర ఎ ఎం సి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు మధిర మండల రైతు సంఘం మాజీ కన్వీనర్ చావా వేణు మధిర మండల టిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కర్ రెడ్డి, మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ వైవి అప్పారావు మధిర శివాలయం మాజీ అధ్యక్షులు వంకాయలపాటి నాగేశ్వరరావు మధిర మండల టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కోన నరేందర్ రెడ్డి వంగవీడు మాజీ ప్రెసిడెంట్ బొగ్గుల వీరారెడ్డి మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి కృష్ణాపురం మాజీ ప్రెసిడెంట్ బుర్రి బాబురావు పల్లపాటి కోటేశ్వరరావు ఆయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి మధిర పట్టణ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సర్వేషు దిల్లు పరిశ శ్రీనివాసరావు ఆళ్ల నాగబాబు కందుకూరి నాగబాబు చీదిరాల రాంబాబు అబ్దుల్ ఖురేషి మండలంలోని ఆయా గ్రామాల యూత్ మరియు సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.



# మత్స్యకారులకు లైఫ్ జాకెట్ లు పంపిణీచేసిన ఎస్సై.నందీకర్

ప్రజాగొంతుక ప్రతినిధి (మల్దకల్)సెప్టెంబర్ 8:మల్దకల్ మండలంలోని తాటికుంట గ్రామంలో ఉన్న రిజర్వాయర్ లో జీవనోపాధి మత్స్యకారులకు సోమవారం మల్దకల్ ఎస్సై నందీకర్ లైఫ్ జాకెట్లనుపంపిణీ చేశారు. స్వంత ఖర్చులతో పదివేల రూపాయలతో నాణ్యతమైన లైఫ్ జాకెట్ లను తీసుకొని తాటికుంట రిజర్వాయర్ దగ్గరికి చేరుకొని చేపల వేటగాళ్లకు లైఫ్ జాకెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై.నందీకర్ మాట్లాడుతూ గత వారం క్రితం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు జీవనోపాధి నిమిత్తమై చేపల వేటకై వెళ్లిన సమయంలో వారికి లైఫ్ జాకెట్ లు లేకపోవడంతో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు.అలాంటి సంఘటనలు మరోసారి జరుగకుండా గ్రామానికి చెందిన చేపల వేటగాళ్లకు తన వంతుగా ఐదుమంది చేపల వేటగాళ్లకు ఐదు జతల లైఫ్ జాకెట్ లు ఇవ్వడం జరిగిందని అన్నారు.అదేవిధంగా చేపల వేట కై వెళ్లిన సమయంలో నీటి ప్రవాహాన్ని గమనించి జాగ్రత్తగా వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి,కానిస్టేబుల్ తిప్పారెడ్డి, ఇస్మాయిల్,హోంగార్డు శ్రీను, మత్స్యకారులు గోపాల్,కుర్వ వెంకటన్న,బడెన్న,భీముడు తదితరులు ఉన్నారు.




# న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పిఓ కు వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మామిడిగూడెం గిరిజన ఆదివాసిలు సాగు చేసుకుంటున్న భూమిలోకి వచ్చి గత 20 రోజుల క్రితం ఫారెస్ట్ అధికారులు సమాచారం లేకుండా దౌర్జన్యం ఏడుగురు మహిళలను జీబులో ఎక్కించుకొని బెదిరించి వారి పైన అక్రమ కేసులు పెట్టి జైలునిర్బంధానికి గురి చేశారు.తక్షణమే వారిని బయటికి విడుదల చేయాలని పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 62,65 బై ఏ లో 1995 నుంచి సాగులో ఉన్నారు.ఈ భూమికి సర్వే చేసి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు కూడా కొంతమందికి వచ్చాయి పట్టాలు రాని భూమిని ఫారెస్ట్ అధికారులు గుంజుకోవాలని అందులో మొక్కలు ప్లాంటేషన్ చేయాలని ఇవాళ గిరిజన ఆదివాసుల పైన సమితి ప్రేమ వలకపోస్తూ వాళ్లకు మోసపూరిత మాటలు చెప్పి వాళ్ళ భూమిని వాళ్లకు కాకుండా చేయాలని చూస్తా ఉన్నారు ఆదివాసులకు భారత రాజ్యాంగంలో రాయబడిన సిక్స్ షెడ్యూల్ ఫిఫ్త్ షెడ్యూల్ ప్రకారం అటవీ హక్కుల చట్టం ప్రకారం 1/70 యాక్ట్ ప్రకారం,పీ సా చట్టం ప్రకారం అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అక్రమ కేసులు పెట్టిన ఏడుగురు మహిళలను కేసులు ఎత్తివేసి విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.పిఓ వారం రోజులలో ఈ సమస్య పరిష్కారం చేయాలని లేనియెడల ఆదివాసీలను అంత ఐక్యం చేసుకొని ఐటీడీఏ ముందు ఉద్యమాలు కొనసాగిస్తామని చెప్పి హెచ్చరిస్తున్నాం. తెల్లం.పెంటమ్మ.తెల్లం రామకృష్ణ.బొర్రం సరోజిని.తెల్లం సాయమ్మ.తెల్లం లక్ష్మయ్య.చల్లం భీమయ్య.కారం నాగరత్నం.తెల్లం అరుణ.తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి వెండి త్రిశూలం బహుకరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- పెద్దముద్దునూరు గ్రామానికి చెందిన దగడాల సరస్వతీ కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వెండి త్రిశూలంను బహుకరించారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ బీరం మాధవ రెడ్డి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అర్చకులు కుటుంబ సభ్యులకు శిర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు వీరయ్య, ఈఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## పార్టీ మారిన కార్యకర్తలారా

### ఇకనైనా ఆలోచించండి.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఎమ్మెల్యేమాటలు నమ్మి పార్టీ మారిన కార్యకర్తలారా ఇకనైనా ఆలోచించండిఆనాడు తన వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీమారిన తెల్లం వెంకట్రావు ఈరోజు అనర్హత వేటు పడుతుంది అనేసరికి ఈరోజు నేను బి.ఆర్.ఎస్ పార్టీ లోనే ఉన్నాను.అని టీవీ9 ఇంటర్యూ లో చెప్పుకోవడం కడు సిగ్గుచేటు అని బి.ఆర్.యస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానెం రామకృష్ణ ఒక ప్రకటనలో విమర్శించారు.మళ్ళీ పొదెం వీరయ్య వెంట కలిసి నడుస్తానంటావు.బిఆర్ఎస్ లోనే ఉన్నానంటవు.ఒక్క మాట స్థిరంగా లేని అతని మాయమాటలు నమ్మి నాడు పార్టీ మారిన నాయకులు కార్యకర్తలు ఒకసారి ఆలోచన చేయండి.నిలకడలేని ఈ నాయకుడి మాటలు నమ్మి మీ రాజకీయ జీవితాన్ని నాశనం చేసుకోకండి తన వ్యక్తిగత స్వప్రయోజనాల కోసం పార్టీ మారి కన్నా తల్లి లాంటి పార్టీని వెన్నుపోటుపోడవడం అవుతుంది. కచ్చితంగా అతని గెలుపుకోసం పగలనక రాత్రనక నిద్రాహారాలు మాని కృషిచేసిన కార్యకర్తలు మీరు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెసు పార్టీలో చేరిన నాయకులు పరిస్థితి అయోమయంగా మారింది.నిజంగా మీరు బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే చర్ల మండల బిఆర్ యస్ పార్టీ ఆఫీసుకి వచ్చి కండువా వేసుకోండి అప్పుడు నమ్మతాము అని చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ తెలియజేసారు ప్రజలను మా పార్టీ నాయకులను కార్యకర్తలను అయోమయానికి గురి చేయవద్దు ఇప్పటికేన ఏదో ఒక పార్టీని నమ్ముకుని పని చేయండి.

## ఈనెల10న రైతు సదస్సును జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం పట్టణ కేంద్రంలో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 10న సముక్తి కిసాన్ ఎమోచా( ఎస్ కె యం) అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో జరుగుసభ ను జయప్రదం చేయాలని కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో గ్రూపు మీటింగ్ లో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరావు



అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుబడి పై 11% సుంకాన్ని రద్దుచేసి భారతదేశ రైతులకు ఉరి బిగిస్తుంది అన్నారు దేశ రైతు ప్రయోజనాలను అమెరికా సామ్రాజ్య వాదం కంపెనీల ఒత్తిడికి భారతదేశం టెక్సల్స్ కంపెనీల ప్రయోజనం కోసం 60 లక్షల మంది పత్తి రైతులను ప్రాణంగా పెడుతున్నారు అని అన్నారుదేశంలో రైతంగానికి గిట్టుబాటు ధర కల్పించకుండా స్వామినాథ కమిషన్ తుంగలో తొక్కినారు పత్తికి 10075 మద్దతు ధర ప్రకటించాలని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్రేషన్ ఇవ్వాలని తెలంగాణ రైతంగానికి సరిపడా యూరియాని కేంద్ర ప్రభుత్వం పంపించాలని డిమాండ్ చేసినారు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారుల ద్వారా తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అతి సృష్టి వర్షాలు వలన నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలనిఈనెల 10వ తారీఖున జిల్లాస్థాయి రైతు సదస్సును రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు.ఈ జిల్లా సదస్సుకు అఖిలపక్ష రైతు సంఘాల రాష్ట్ర నాయకులుఎస్ కె యం రాష్ట్ర నాయకులు కె రంగారెడ్డి పోతినేని సుదర్శన్ భాగం హేమంత్ రావు పి కోటేశ్వరావు నాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలోఅఖిలభారత ఐక్య సంఘం వైరా డివిజన్ కార్యదర్శి పాశం అప్పారావు అఖిలభారత ఐక్య రైతు సంఘం కొనిజర్ల మండలం అధ్యక్ష కార్యదర్శు చింతల వెంకటేశ్వర్లు మేడికొండలు మండల్ నాయకులు సీతారాములు కృష్ణ రైతులు పాల్గొన్నారు

## ఏఎన్ఎంల పని భారంపై నిరసన

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 8/ కొత్తగూడెం: గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆక్సిలరీ నర్సింగ్ మిడ్‌వైఫ్స్ (ఏఎన్ఎం) తమపై పెరిగిన అదనపు పని భారంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పలు ఆన్‌లైన్ యాప్‌లు, నిరంతరం పెరుగుతున్న పని ఒత్తిడి తమ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వారు ఆవేదన చెందుతున్నారు. దీనికి నిరసనగా, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఎన్ఎంలు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు.32 రకాల ఆన్‌లైన్ యాప్‌లతో ఒత్తిడిఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, ఏఎన్ఎంలు గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, రాష్ట్రం ఆరోగ్య సూచీలో ముందుండడానికి వారి కృషి ఎంతో కీలకమని అన్నారు. అయితే, ప్రభుత్వాలు రోజుకో కొత్త యాప్‌ను ప్రవేశపెట్టి, తమపై అదనపు పని భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. ఎన్‌సీడీ, వీఐఎన్, ఎంసీహెచ్, కేఐటీ, ఐడీఎస్‌పీ, టీబీ, ముఖాంత్ వంటి సుమారు 32 రకాల యాప్‌లలో రోజువారీ డేటాను ఆన్‌లైన్ చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.టార్గెట్లు పూర్తి చేయకపోతే జీతాలు కట్ చేస్తామంటూ బెదిరింపులుఇంతేకాకుండా, ప్రతి నెలా గర్భిణీల నమోదు



వంటి అంశాల్లో టార్గెట్లు పెట్టి, వాటిని పూర్తి చేయకపోతే జీతాలు కట్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఏఎన్ఎంలు వాపోయారు. ఈ అదనపు పనుల కారణంగా ఏఎన్ఎంలు అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), గుండె జబ్బుల వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ అదనపు పనులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఈ రోజు నుంచి ఎన్‌సీడీ యాప్‌లో పనిచేయడం బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఏఎన్ఎంల ఆందోళన వద్దకు వచ్చిన జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి వారి నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. ఏఎన్ఎంలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో జిల్లా ఏఎన్ఎంల సంఘం అధ్యక్షురాలు ప్రియాంక, ప్రధాన కార్యదర్శి సారిక, ఉమాదేవి, సీత, సుశీల, ధనలక్ష్మి, శారద, బాల నాగమ్మ, పుష్ప, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి సమక్షంలో భారీ చేరికలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు కాంగ్రెస్ పార్టీ లో చేరిన 70 కుటుంబాలుబీఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతున్న కాంగ్రెస్ ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో ఎదురులేని శక్తిగా కాంగ్రెస్ మారుతోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో జరుగుతున్న నియోజకవర్గ అభివృద్ధి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతున్న ఇతర






పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. తాజాగా గాంధీ భవన్ లో ఉపముఖ్యమంత్రి సమక్షంలో టీఆర్ఎస్ కు చెందిన 70 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరాయి. వీరందరికీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో జరగుతున్న అభివృద్ధి సామాన్యులకు సైతం అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు వారు చెప్పారు.ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు రైతులకు రుణమాఫీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులను ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరావు ఆత్మా కమిటీ ఛైర్మన్ కర్నాటి రామకోటేశ్వర రావు బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు పైడిపల్లి కిషోర్ నూతి సత్యనారాయణ వడ్డే నారాయణ రావు వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## గర్భిణీ మహిళల కోసం రాజన్న మాతృదేవోభవ కానుక..

ప్రజా గొంతుక//నర్సాపూర్ సెప్టెంబర్ 8//గర్భిణీ మహిళలకు రాజన్న మాతృదేవోభవ కానుకలుఅందిస్తూ ఆదుకుంటున్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి తమ సొంత నిధులతో గర్భిణీ మహిళల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన (మాతృదేవోభవ)కార్యక్రమం చేపట్టారు.నర్సాపూర్ మండలం నారాయణపూర్ కొండాపూర్ నత్నయపల్లి కాగజ్ మద్దూర్ గ్రామాలతో పాటు నర్సాపూర్ మున్సిపల్ పట్టణంలోని పలు వార్డులలో గర్భిణీ మహిళలకు ప్రోటీన్ పౌడర్ ఐరన్ టానిక్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూతల్లి గర్భాశయంలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు వారికి మేలుచేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతగా2,000కిట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రతి సంవత్సరం10,000 ప్రోటీన్ కిట్లను పేద మధ్యతరగతి గర్భిణీ మహిళలకు అందజేస్తామని హామీ ఇచ్చారు.గర్భిణీ మహిళల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యమని పోషకాహారం లోపం వల్ల తల్లులు,శిశువులు ఎదుర్కొనే సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రయత్నాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని అన్నారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీ మహిళలకు కావాల్సిన ఆహారపదార్థాలు సమయానికి అందించాలని అందుకే 'మాతృదేవోభవ కానుక'ను శాశ్వతంగా కొనసాగించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని ఆవుల రాజిరెడ్డి తెలిపారు.




## మహా ధర్నాకు తరలివెళ్లిన దేవలమ్మ నాగవరం పెన్షన్ దారులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామము నుండి మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు చీమ కండ్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో విహెచ్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం ప్రభాకర్ బొమ్మ సాయిలు, బొమ్మ పెంటయ్య, బొమ్మ కిష్టయ్య, కొత్త బాలరాజు గౌడ్,కొండ పెద్దలు గౌడ్,వడ్డేపల్లి,పెద్ద పెంటయ్య, ఎస్.కె జాంగిర్, ఎస్ కే సైదులు,వడ్డేపల్లి చంద్రమ్మ,గట్టు ఆండాలు, ఒంటెద్దు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.వికలాంగుల ఒంటరి మహిళలు,వృద్ధుల పెన్షన్ పెంచుటకు కొరకై,నేత గీత కార్మికులు చేయుత పెన్షన్ దారులు భువనగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహా ధర్నాలో పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల కోసం ఉచిత యోగా శిక్షణ ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 8 /కొత్తగూడెం: సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది2025. సెప్టెంబర్ 8, సోమవారం రుద్రంపూర్‌లోని ప్రగతి వనం నందు ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, సింగరేణి సేవా




అధ్యక్షురాలు జి. మధురవాణి ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, ఉద్యోగుల ఆరోగ్యం మరియు మానసిక ప్రశాంతతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అనుభవజ్ఞురాలైన యోగా శిక్షకురాలు మాధురి ఆధ్వర్యంలో ఈ తరగతులు ప్రతిరోజు ఉదయం ప్రగతి వనంలోని యోగా లాన్ వద్ద జరుగుతాయని చెప్పారు. "యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదు, మానసిక స్థిరత్వాన్ని కూడా పెంచుతుంది. ఇది ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతుంది" అని ఆయన అన్నారు. ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ రోజువారీ జీవితంలో యోగాకు కొంత సమయం కేటాయించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా కీలకంసింగరేణి సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా అత్యంత అవసరమని అన్నారు. ప్రభుత్వాలు కూడా యోగాకు ప్రాధాన్యత ఇవ్వడానికి ఇదే కారణమని ఆమె వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వినియోగించుకొని, తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఆమె కోరారు. సంస్థ తమ ఉద్యోగుల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉందని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రామారెడ్డి మండల కేంద్ర యువసేన యూత్ నూతన కార్యవర్గము ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రం లో గల యువసేన యూత్ నూతన కార్యవర్గం ఎన్నోకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు బండకింది రమేష్ అధ్యక్షులు.గాండ్ల లింబాద్రి ఉపాధ్యక్షులు. ఎర్ర శ్రీనివాస్, (డిప్)కార్యదర్శి. తుమ్మ నరేష్ సహ కార్యదర్శి: కాటమ్ రమేష్క్యాషియర్. అబ్బా లింబాద్రీ సోషల్ మీడియ ఇంచార్జ్: పూర్ణ చందర్ యువసేన యూత్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా యూత్ సభ్యులు ఎన్నుకోవడంజరిగింది

# లారీ మోటార్ సైకిల్ డీ యువకుడికి తీవ్ర గాయాలు



వెంకటాపురం సెప్టెంబర్ (8) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వాజేడు మండలం, టేకులగూడెం పంచాయతీ, పావురాల వాగు వద్ద జాతీయ రహదారి 163 పై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయ పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పాయ%శీ% రాంబాబు ద్విచక్ర వాహనంపై వస్తూ అదుపు తప్పి లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన రాంబాబును ముందుగా ఏటూరునాగారానికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం వరంగల్ కు తరలించినట్లు సమాచారం. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# యెండమూరి లేఔట్ లొ ఘనంగా జరిగిన గణేష్ శోభయాత్ర

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 08 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోని యెండమూరి లేఔట్ లో ఆదివారం గణేష్ శోభయాత్ర ఘనంగా జరిగింది. ఈ శోభాయాత్రలో మహిళల కోలాట ప్రదర్శన చిన్న పిల్లల డ్యాన్సులు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం యండమూరి లేఔట్ అసోసియేషన్ చైర్మన్ వీరబాబు,అధ్యక్షులు చందు, లీగల్ అడ్వైజర్ శివానంద్, కోశాధికారి సుమన్, అడ్వైజర్ తిరుపతి, అడ్వైజర్ మల్లేశం, వైస్ చైర్మన్ రమేష్ ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి రాయుడు శేఖర్ వెంకట్ అడ్వైసర్ శశి భూషణ్ సత్య వినోద్ శ్రీనివాస్ సురేష్ సరితకరీం స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.


# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దెన రమేష్

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 08 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండలంలో , బాధిత? కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు. ఈరోజు తోపన గడ్డ తండాలో మాజీ సర్పంచ్ బానోతు శ్రీనివాస్ తల్లి గారు బానోతు లాలీ మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి



చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్, కుమార్ ,గ్రామ కాంగ్రేస్ అధ్యక్షుడు బానోత్ విజయ్ సింగ్, లింగగిరి మాజీ సర్పంచ్ లు బొమ్మనపెల్లి గణేష్, మాదారపు భాస్కర్ , అమీనాబాద్ మాజీ జాటోత్ స్వామి, శంకరం తండా మాజీ సర్పంచ్ భద్రు, అధ్యక్షుడు చిందం కుమార్ ,ఉపాధ్యక్షుడు సురేష్, మాజీ ఎంపిటిసి బూడిద వెంకన్న, మల్లం సాగర్, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు శివ, జయరాం, సూర్య ,లక్ష్మ ,కిషన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడని ఎదురుచూస్తున్న ఆశావహులు..




జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం సెప్టెంబర్ 7 ప్రజా గొంతుక(గాజుల ప్రభాకర్)అశ్వాపురం : స్థానిక ఎన్నికల కోసం ఆశావహులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజలకు సేవ చేయాలన్న ఆకాంక్షతో రాజకీయాల్లో క్రియాశీలకంగా పాల్గొంటున్న అనేక మందికి ఎన్నికల వాయిదా నిరుత్సాహాన్ని కలిగిస్తోంది. అశ్వాపురం మండలంలో చాలామంది అభ్యర్థులు ఇప్పటికే గ్రామాల్లో పర్యటనలు, సామాజిక కార్యక్రమాలు ప్రారంభించారు. వేడుకలో పాల్గొనడం ,వినాయక చవితి వేడుకల్లో విరాళాలు చేస్తూ అందర్నీ ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు. తీరా వినాయక చవితి నిమజ్జనం సైతం పూర్తి కావడంతో ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలియక వారిలో కొంత అయోమయం నెలకొంది.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పటికి జరుగుతాయనే దానిపై నెలకొన్న సందిగ్ధత కొనసాగుతోంది. ఈ అనిశ్చితి గ్రామ పంచాయతీల పాలనపై తీవ్ర ప్రభావం చూపుతోందిఎన్నికల కోసం ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఆశావహుల్లో నిరాశ పెరుగుతుండగా, మరో వైపు ఎన్నికలు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్రమైన పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో పాలనా బాధ్యతలన్నీ పంచాయతీ కార్యదర్శుల పై పడుతున్నాయి. నిధుల విడుదల, పనుల మంజూరు, ఇతర పరిపాలన సంబంధిత నిర్ణయాలు తీసుకోవడంలో వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇది వారిపై మానసిక ఒత్తిడిని పెంచుతోంది. “సర్పంచ్, వార్డు సభ్యులు లేక పోవడంతో గ్రామస్థుల నుంచి వచ్చే అన్ని సమస్యలకు మాకే జవాబు చెప్పాల్సి వస్తోంది. ఎన్నికలు జరిగితే పాలనాపరంగా మాకు కొంత ఉపశమనం లభిస్తుందని అని పంచాయతీ కార్యదర్శిలు తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.స్థానిక ఎన్నికలు ఇప్పట్లో లేనట్టేనా...?ప్రస్తుత సమాచారం ప్రకారం, స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. ఎన్నికలు వాయిదా పడటానికి న్యాయపరమైన అంశాలు, ఆర్థిక సమస్యలు, ఇతర పరిపాలనా పరమైన సవాళ్లు కారణాలని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.ఈ సందిగ్ధత వల్ల గ్రామ స్థాయి పాలనపై ప్రతికూల ప్రభావం పడుతోంది.తల భారం తగ్గుతుందనే ఆలోచనలో కార్యదర్శులు..ఎన్నికలు పెడితే తమ తల భారం తగ్గుతుందనే ఆలోచనలో పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. ఎన్నికైన ప్రజాప్రతి నిధులు ఉంటే, ప్రజల నుంచి వచ్చే సమస్యలు, ఫిర్యాదులు, అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడంలో వారికి సహాయం లభిస్తుంది. ప్రస్తుతం ఆ భారం మొత్తం తమపైనే పడుతోందని వారు భావిస్తున్నారు.ప్రభుత్వం నుంచి స్పష్టత ఎప్పుడు?..స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు. ఈ సమస్యకు పరిష్కారం లభించాలంటే, ప్రభుత్వం త్వరలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుని, ఎన్నికల తేదీలను ప్రకటించాలని ప్రజలు, వివిధ వర్గాల నుంచి డిమాండ్లు పెరుగుతున్నాయి. స్థానిక ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే, ఎన్నికలు సకాలంలో జరగడం అత్యంత ఆవశ్యకం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు



జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ పెగడపల్లి మండలం రామభద్రునిపల్లే గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిలుక రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ 420 హామీల నమ్మి మోసపోయామని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై వస్తున్న వ్యతిరేకను, గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేరని సోమవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో మాజీ సర్పంచ్ కోరుకంటి రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గారి సమీక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చిలుక రాజిరెడ్డి తో పాటు పల్లె రమ, నాగుల విజయ, పల్లె పద్మ, మెర్గు లలిత, గుర్రం రాజమ్మ, మాజీ సర్పంచ్ ఎద్దు మల్లయ్య, నెత్తట్ల పర్శరాం, గన్నతుల శ్రీనివాస్, గన్నతుల పర్శరాం బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్మండలాధ్యక్షుడు బాల్నే వెంకన్న.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 08 సెప్టెంబర్ 2025.చెన్నారావుపేట మండలం ,తోపన్ గడ్డ తండ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గారి తల్లి బానోతు లాలి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహాన్ని పూలమాలవేసి నివాళులు అర్పించి. వారి కుటుంబసభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి, మాజీ సర్పంచ్ గుగులోత్ కృష్ణ, లింగగిరి మాజీ ఎంపీటీసీ పరకాల రాజన్న, మాజీ సర్పంచ్ బాదావత్ అంకి ఈర్య,గుగులోతు స్వామి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాలోత్ ఈర్య, ప్రభాకర్, ప్రసాద్. శ్రీను,మాలోతు బాలు, రాజు, నునావత్ బిచ్చ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఆపదలో ఉన్న మనిషిని పరామర్శించడం మన నైతిక బాధ్యత.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు నాంపల్లి మాతృమూర్తి ఆరోగ్యం బాగాలేదని, అతను చల్మడ ఆనందరావు హాస్పిటల్ లో తన తల్లి దగ్గర ఉన్నాడని తెలుసుకున్న పెద్దపల్లి జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు రేణిగుంట సురేష్ తాండూరు మండల ఆటో యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్ పాషా, చల్మడ హాస్పటల్లో నాంపల్లి ని పరామర్శించి , వారికి ధైర్యం చెప్పారు.ఇలాంటి కార్యక్రమాల విలువలు తెలవని కొంతమంది శేవ రాజకీయాలని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం అని అంటున్నారు ఒక వ్యక్తికి మనం ఆర్థిక సాయం చేయలేకపోయినా పర్లేదు ఇలాంటి సమయంలో మనం ఓదార్చడం వల్ల అతనికి మనోనిబ్బరం పెరుగుతుంది, ఇలాంటి విషయాలు దాని విలువ తెలిసిన వాళ్ళకి అర్థమవుతుంది . నాంపల్లి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ, మీ విలువైన సమయాన్ని నాకు కోసం వెచ్చించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.




# ఇన్స్పెక్టర్ గా పదోన్నతులు చేపట్టిన దత్తాద్రి

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో పోలీస్ కార్యాలయంలో గల జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డి సి ఆర్ బి లో సబ్ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన దత్తాద్రి గారు ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన దత్తాద్రి గారిని ఎస్పీ అభినందించి పదోన్నతి చిహ్నంగా మరొక స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ఎన్నో ఏళ్లుగా ప్రజా సంరక్షణ కోసం అవిశ్రాంతంగా చేస్తున్న కృషికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అన్నారు. పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయి వంటిదని ముఖ్యంగా పోలీస్ శాఖలో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించవలసి ఉంటుందని అన్నారు. లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించే విధంగా ముందుకు సాగాలని సూచించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం9 సెప్టెంబర్ 2025

# జీవో నెంబర్ 99 ని సవరించే వరకు పోరాటం ఆగదు.తోటమల్ల రమణమూర్తి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం,మాల విద్యార్థులకు, ఉద్యోగులకు తీరని అన్యాయం చేస్తూ, వారి భవిష్యత్తుకు అంధకారంగా మారిన జీవో నెంబర్ 99 ని సవరించే వరకు మాలల పోరాటం ఆగదని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి వెల్లడించారు.మాలలకు తీరని అన్యాయం చేస్తున్న జీవో నెంబర్ 99 ని సవరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలను ముట్టడించాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అసొద భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముట్టడిలో భాగంగా సోమవారం కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ముట్టడించి, ఎమ్మెల్యే పీఏకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసమల్ల సుందర్రావు,జిల్లా అధ్యక్షులు తోటమల రమణమూర్తి మాట్లాడుతూ మాలల భవిష్యత్తుని అంధకారంగా మార్చే జీవో నెంబర్ 99 ని సవరించాలని, రోస్టర్ పాయింట్ 22 నుంచి 16కు తగ్గించాలని డిమాండ్ చేశారు.మాలలకు అన్యాయం చేస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఏదెల్లి గణపతి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి, సింగరేణి మాజీ జీఎం సెనగ వెంకటేశ్వర్లు,నాయకులు సెనగ రామచంద్రావు,సెనగ ప్రభాకర్, జెట్టి మోహన్, మెల్లం పురుషోత్తం, జింజర్ల కృష్ణమూర్తి, కూరపాటి దాసు,దార్ల లక్ష్మి, డాక్టర్ శేషగిరిరావు,బర్ల వెంకటరత్నం, గొర్రె ముచ్చు సుధాకర్,కర్లపూడి సుందర్ పాల్, రాస మల్ల నరసయ్య,కౌటూరి ఈశ్వరయ్య,గడ్డం రాజేందర్,పుట్టి శ్రీనివాస్,కమలాకర్,మంద రమేష్,నక్క నరసింహారావు,శ్యామ్,గుజ్జ కిరణ్ కుమార్,ఉండేటి దేవరాజ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్

యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ లక్కీ డ్రాస్ముఖ్య అతిథులుగా బిఎంసి డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్ ,నరసింహారావు ,మీసాల కృష్ణమేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మైస గళ్ళ శివ ఆధ్వర్యంలో గత 21 సంవత్సరాలుగా ఎంతో వైభవంగా గణేష్ నవరాత్రుల నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ 21వ గణపతి నవరాత్రి వారోత్సవాల సందర్భంగా సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్కొత్త కిషోర్ గౌడ్, చంచల నర్సింగరావు, మీసాల కృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగినది. అనంతరం లక్కీ డ్రాస్ ద్వారా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ఉప్పల్ కు చెందిన నైనేష్ మొదటి బహుమతి అందించారు. అలాగేరెండవ బహుమతి చంచల నరసింగరావు చేతుల మీదుగా బోడుప్పల్ కి చెందిన స్వాతికి అందించారు. చివరగా మీసాల కృష్ణ చేతుల మీదుగా కెనరా నగర్ చెందిన ఎ శ్రీరామ్ కీ అందించారు. ఇంకా ఈ యొక్క కార్యక్రమంలో యువ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కమిటీ మైసగాళ్ల శివ. చినింగల్ల శ్రీకాంత్. ఎర్రమైసీగారి రాజు. దానగాళ్ల సురేష్.గడ్డం రాజు. పల్లెర్ల బాలకృష్ణ. చినింగల్ల రజిని కాంత్. చినింగల్ల పరమేష్. మైసగాళ్ల అఖిల్. సందీప్ పాల్గొని జయప్రదం చేయడం జరిగింది








# నాగర్కర్నూల్లో శ్రీశ్రీ కళావేదిక జిల్లా కమిటీ ప్రకటింపు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /నాగర్కర్నూల్ :- శ్రీశ్రీ కళావేదిక నాగర్కర్నూల్ జిల్లా కమిటీని అధికారికంగా ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా నల్లమల ప్రాంతానికి చెందిన ప్రముఖ కవి, చిత్రకారుడు, సామాజిక కార్యకర్త మండికారి బాలాజీని నియమించారు.గౌరవాధ్యక్షుడిగా రిటైర్డ్ లెక్చరర్ డాక్టర్ ప్రతాప్ కౌటిల్య, ఉపాధ్యక్షుడిగా రాచమల్ల మల్లిఖార్జున్, ప్రధాన కార్యదర్శిగా శ్రీమతి మంద సురేఖ, మహిళా కార్యదర్శిగా శ్రీమతి గుంటి గోపిలత, కార్యదర్శులుగా వల్లూరి శివాచారి, కొమ్మగోని శ్రీనయ్య గౌడ్, కోశాధికారిగా కోడెల బక్కయ్య యాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆవంచ శేఖర్, ప్రచార కార్యదర్శిగా కోలంటి భీమాచారి బాధ్యతలు స్వీకరించారు. గౌరవ సలహాదారులుగా మల్లెకేడి రామోజీ, శ్రీమతి తిప్పర్తి అనిత, శ్రీమతి పోల సాయి జ్యోతి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ అధ్యక్షులు ఈశ్వరీ భూషణం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు సాహిత్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సంస్థలో భాగమవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు కళావేదిక 35 జాతీయ%-%అంతర్జాతీయ రికార్డులు సాధించిందని గుర్తుచేశారు. కన్వీనర్ కత్తిమండ ప్రతాప్ ఆశయాల మేరకు జిల్లాలో తెలుగు భాష, సాహిత్యాభివృద్ధి కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# మిషన్ భగీరథ కార్మికుల సమ్మెకు మద్దతుగా సిపిఎం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గత మూడు రోజులుగా పెండింగ్ వేతనాల కోసం విధులు బహిష్కరించి సమ్మెబాట పట్టిన మిషన్ భగీరథ కార్మికులకు దుమ్ముగూడెం మండల సిపిఎం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. సోమవారం పర్ణశాలలోని మిషన్ భగీరథ పంప్ హౌస్ ముందు మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలుపుతున్న మిషన్ భగీరథ కార్మికులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ సంఘీభావం తెలిపి, కార్మికులకు పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజల దాహం తీర్చే కార్మికుల ఆకలి బాధల గురించి అధికారులు గాని గుత్తేదారుడుగాని స్పందించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. మూడు నెలలు వేతనం చెల్లించకుండా ఇప్పుడు నాలుగో నెల నడుస్తుందని కనీసం కార్మికుల కోరినట్లు రెండు నెలల వేతనమైన చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వీరికి కనీసం యూనిఫామ్ కానీ,సేఫ్టీ షూ గాని హెల్మెట్ కూడా ఇవ్వకపోవడంతో వీరి భద్రత గాల్లో దీపం లాగా ఉందని ఆయన విమర్శించారు. 24 గంటలు మిషన్ భగీరథ కార్మికులతో పని చేయించుకునే ప్రభుత్వ అధికారులు మాత్రం ప్రతి నెల ఒకటో తారీకు తమ వేతనాలు తీసుకుంటూ కార్మికుల వేతనాల గురించి స్పందించకపోవడం దారుణం అని అన్నారు. చర్ల దుమ్ముగూడెం మండలాలకి నీరందిస్తున్న మిషన్ భగీరథలో 43 మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి వెంటనే గుర్తింపు కార్డులు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకి యూరియా లేదు, రహదారులుకి మర్మత్తులు చేపించరు, కార్మికులకి వేతనాలు ఇవ్వరు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, పర్ణశాల మాజీ ఉపసర్పంచ్ వాగే ఖాదర్ బాబు,కాంతారావు,సాయి చందు, శ్రీను, శ్రీకాంత్, పవన్ రెడ్డి, మురళి,కాము, సమ్మయ్య, సాయి కిరణ్, వెంకటేష్, సందీప్, నాగేష్ తదితర మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధితులకు 50 కిలోల బియ్యాన్నిఅందించినతుంగతుర్తిరవి





మేడిపల్లి మండలం ప్రజాగొంతుక ప్రతినిధి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో ప్రమాదవశాత్తు ఒక గుడిసెలో మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగింది.దీంతో గుడిసెలో ఉన్న కొన్ని నిత్యవసర సరుకులు పాక్షికంగా కాలిపోయాయి.విషయం తెలుసుకున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణాలను తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్ వి ఫౌండేషన్ ద్వారా తక్షణసాయంగా బాధ్యత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని తుంగతుర్తి రవి అందించి తన ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ దేవుడి పూజలో వెలిగించిన దీపం కారణంగా మంటలు వ్యాపించాయని చుట్టుపక్కల వాళ్ళు గమనించి మంటలు ఆర్పడంతో బారీ ప్రమాదం తప్పిందని ఆయన అన్నారు. అదేవిధంగా కాలనీలో మంచినీటి సమస్య,డ్రైనేజీ వ్యవస్థసరిగ్గా లేకపోవడం,వీధి దీపాలు లేకపోవడం, కరెంటు వైర్లపై చెట్టుకొమ్మలు పడడం తదితర సమస్యలను గమనించిన తుంగతుర్తి రవి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి భగత్ సింగ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం డి మజార్,బర్రె నాగరాజు,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటిన మిత్రులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ మానవతా దృక్పథం చాటుకున్న మిత్రులు జడ్పీహెచ్ఎస్ కొయ్యలగూడెం ఎస్ ఎస్ సి 2008-09 బ్యాచ్ పొట్ట కిరణ్ కుమార్ మరణం వారి కుటుంబానికి తీరని లోటు వారికి ఒక పాప ఒక బాబు ఉన్నారు వారి కుటుంబానికి 2008బ09 బ్యాచ్ మిత్రులు 41500 (నలభై ఒక్క వెయ్యి ఐదు వందలు) రూపాయలు సహాయం నిమిత్తం వారి పిల్లల భవిష్యత్తు కోసం బ్యాంక్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో ఏనుగు రవి, తాటి శివ శంకర్,కర్నాటి శివ ప్రసాద్, రానీగాని చంద్రశేఖర్, వారి మిత్రులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ప్రభుత్వం తంగేడు వనాలను ప్రోత్సహించాలి

శ్రీ వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తంప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:తెలంగాణ ఆడపడుచులు ఎంతో వైభవోపేతంగా నిర్వహిస్తున్న బతుకమ్మ పండుగకు తంగేడు పువ్వులు ప్రధానంగా ఉపయోగిస్తారని రాష్ట్ర ప్రభుత్వం నర్సరీల ద్వారా తంగేడు మొక్కలను పెంచి ప్రోత్సహించాలని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బతుకమ్మ పండుగలో అతి ప్రధానంగా ఉపయోగించే తంగేడు పువ్వు ఎక్కడ దొరికే పరిస్థితి లేక తెలంగాణ ఆడపడుచులకు ఇబ్బంది కలుగుతుందనీ నర్సరీల ద్వారా రహదారుల వెంట మొక్కలు నాటించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు తంగేడు పువ్వులను కానుకగా ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వము తంగేడు మొక్కలను పెంచకపోతే భవిష్యత్తులో తంగేడు పువ్వు కనుమరుగయ్యే అవకాశం ఉన్నదనేది వాస్తవమని తెలిపారు. అరుదుగా దొరికే తంగేడు పువ్వు మార్కెట్లో మహిళలు కొనాలంటే చాలా ఖరీదుతో కూడుకున్నదని, వనాలు పెంచి తంగేడు పువ్వును మహిళలకు చౌకగా దొరికే విధంగా అందుబాటులో తేవాలని తెలిపారు. హరితహారం కార్యక్రమంలో తంగేడు మొక్కలతో పాటు బతుకమ్మ కు ఉపయోగించే ప్రతి పూలను ఉచితంగా అందజేసి ప్రోత్సహించాలన్నారు.



# కరాటే పోటీల్లో మెరిసిన ప్రగతి విద్యార్థులు

జగిత్యాల నియోజకవర్గం ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫు మరియు కరాటే పోటీల్లో జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో పాల్గొన్న కడకుంట్ల సాత్విక్, స్తంభం పావని, చిలివేరి సమన్వి, బూర్గుల శ్రీకృతి, చిలివేరి విహాన్, మిసారీ అద్భుత క్రీడాస్ఫూర్తి ప్రదర్శించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. తమ కఠోర శ్రమ, క్రమశిక్షణ, క్రీడాపట్ల చూపిన ఆసక్తితో విజయం సాధించిన విద్యార్థులను పోటీ నిర్వాహకులు,కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ అభినందించారు.ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది.పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, “చదువుతో పాటు విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రతిభావేదికలలోనూ రాణించడం ఎంతో గర్వకారణం.ఈ విజయాలు వారికి భవిష్యత్తులో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి” అని పేర్కొన్నారు.అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రగతి విద్యార్థులు ప్రతీ రంగంలోనూ ప్రతిభను కనబరుస్తుండడం పాఠశాల గౌరవాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, పిల్లల కృషికి ప్రశంసలు కురిపించారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## నూతనంగా నిర్మించిన పోలీసు పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన తెలంగాణ

# పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఐజిపి, :

**వనపర్తి (ప్రజా గొంతుక)సెప్టెంబర్ 08.....**



ఎం, రమేష్ రెడ్డి ఐపిఎస్., 1కోటి,50లక్షలు, రూపాయలతో పెట్రోల్ బంక్ నిర్మాణం నాణ్యమైన ఇంధనాన్ని అందించడమే పోలీసు పెట్రోల్ బంక్ ద్యేయం నేరస్తులపై కఠినంగా వ్యవహరించడం, బాధితులకు అండగా నిలవడం ఫ్రెండ్లీ పోలీసింగ్ వనపర్తి జిల్లాలో పోలీసు అధికారులు,సిబ్బంది శాంతి భద్రతల గురించి అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడిన ఎమ్మెల్యే వనపర్తి ఎమ్మెల్యే, కలెక్టర్,ఎస్పీలతో కలిసి పెట్రోల్ బంకును ప్రారంభించిన ఐజీపిలిప్రజలకు నాణ్యతతో కూడిన ఇంధనాన్ని అందించేందుకు జిల్లాలో పోలీసు వెల్ఫేర్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం, రమేష్ ఐపిఎస్ అన్నారు.వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల ప్రక్కన తెలంగాణ పోలీసు సంక్షేమ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పోలీసు పెట్రోల్ బంక్ ను సోమవారం రోజు తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇజీపి, రమేష్ రెడ్డి ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఎఎస్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్, గార్లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐజిపి రమేష్ ఐపీఎస్, మాట్లాడుతూ...వనపర్తి, కొత్తకోట, హైదరాబాద్ రోడ్డు మార్గాలలో వాహనదారులకు మరింత నాణ్యంమైన పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను అందించేందుకుగాను ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ పోలీసు పెట్రోల్ బంక్ ను నిర్మించామని పోలీసుశాఖ తరుపున ఏర్పాటు చేస్తున్న ఫిల్లింగ్ స్టేషన్లలో నాణ్యమైన పెట్రోల్, డిజిల్‌ను వాహనదారులు అందించడం ద్వారా ప్రజలకు పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్లపై నమ్మకం పెరిగిందని. దీనిలో భాగంగానే వనపర్తిలో నూతనంగా ఫిల్లింగ్ ఏర్పాటు చేశామని ప్రజలందరూ కూడా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నాణ్యమైన ఇంధనాన్ని వినియోగిస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పోలీసు సంక్షేమ విభాగం పెట్రోల్ బంక్ శంకుస్థాపనకు మరియు ప్రారంభోత్సవానికి ఉత్సాహంగా రెండింటిలోనూ కూడా ఎమ్మెల్యే మరియు కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని భూమిని అందజేసి అత్యంత తక్కువ సమయంలో వేగవంతంగా నాలుగు నెలల్లో రికార్డు స్థాయిలో నిర్మాణం పూర్తిచేయడానికి సహకరించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.వనపర్తి శాసనసభ్యులు తూడిమెఘారెడ్డి మాట్లాడుతూ... వాణిజ్యపరంగా అభివృద్ధిచెంది మెరుగుపడేందుకు అవకాశం ఉన్నందున వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ సలహాసూచనల మేరకు మదనాపురం రైల్వే స్టేషన్ నుండి వనపర్తి వరకు 20 కిలోమీటర్లు కొత్త కారిడార్ను నాలుగు లైన్ల రహదారిని నిర్మించడానికి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ అనుమతి తీసుకుని రహదారిని పూర్తిచేసి వనపర్తి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. కేంద్రీయ విద్యాలయం, కలెక్టర్ ఆఫీస్, ఎస్పీ ఆఫీస్, మెడికల్ కళాశాల, కోర్టు భవనాల జేఎన్టీయూ కళాశాలకు వెళ్లేందుకు రహదారులు మదనాపూర్ నాలుగు లైన్ల పెద్ద రహదారి పాటు వనపర్తిలో బైపాస్ రోడ్ ఏర్పాటు అందరికీ అనవుగా ఈ పెట్రోల్ బంక్ మీదుగానే వెళ్తూ పెట్రోల్ బంకు బాగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్టేషన్ కు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలి బాధితులకు అండగా నిలవాలని సూచించారు బాధితులు ఏదైనా సమస్య గురించి పోలీస్టేషన్కు వస్తే హక్కును చేర్చుకుని సామరస్యంగా సమస్యలు పరిష్కరించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని అన్నారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి త్వరగా జరుగుతుందని శాసనసభ్యులు అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్పీ ప్రత్యేక చొరవతో కేవలం 4 నెలలో పెట్రోల్ బంకును పూర్తి చేయడం చిన్న మాట కాదని ఎస్పీ ఎంతో చొరవ తీసుకొని పెట్రోల్ బంకును పూర్తి చేశారని అన్నారు. వనపర్తి కొత్తకోట హైదరాబాద్ కు వాహనదారులకు ఈ పెట్రోల్ బంక్ అందుబాటులో ఉంటుంది కాబట్టి నాణ్యమైన ఇంధనాన్ని ఉపయోగిస్తారని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని పొదుపు మహిళ సంఘాల వారికీ నిర్మించే పెట్రోల్ బంకులకు పోలీసు వారి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....పోలీస్ పెట్రోల్ బంక్ లో ప్రజలకు నాణ్యత, పరిమాణం ఎక్కడ కూడా తగ్గకుండా ఇందనాన్ని అందజేస్తామని తెలిపారు. పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఐజి రమేష్ సార్ పూర్తి సహా సహకారాలతో ముందుకు సాగుతూ పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని పూర్తి చేశామని ఎస్పీ తెలిపారు, ఈ పెట్రోల్ బంక్ నిర్మాణంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే రెవెన్యూ అధికారులు చేసిన కృషికి ప్రత్యేకంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఐఏఎస్, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్, వనపర్తి శాసనసభ్యులు తూడి మెగారెడ్డి ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్ సిసిఎస్ సీఐ, రవిపాల్, ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, ఐ ఓ సి ఎల్, డివిజనల్ హెడ్, సుదీప్తో మిత్ర, సినియర్ మేనేజర్, కె సెరణ్య, చీఫ్ మేనేజర్, అమర్ శ్రీనివాసు, మహబూబ్ నగర్ మేనేజర్, శ్రీకాంత్ రెడ్డి, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పని భారంతో ఏఎన్ఎంల ప్రాణాలను తీయొద్దు



ఆన్లైన్ యాప్‌లు రద్దు చేసి పని ఒత్తిడి తగ్గించాలి %-% ఏఐటీయూసీ నేతల డిమాండ్ప్రజా గొంతుక.ఖమ్మం, సెప్టెంబర్ 9:వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలపై అధిక పని భారం మోపి వారి ప్రాణాలను హరించవద్దని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షురాలు జయ పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఎన్ఎంలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ వైద్యశాఖలో పేపర్‌లెస్ ప్రోగ్రామ్స్ పేరిట మొబైల్ అప్లికేషన్లను బలవంతంగా ఉపయోగించమంటూ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందుల పాల్జేస్తున్నారని అన్నారు. ఒక వ్యక్తి స్క్రీనింగ్ చేయడానికి గంట సమయం పడుతుందని, 32 రకాల మొబైల్ యాప్‌లను నింపడం వల్ల 10 నుండి 16 గంటల వరకు శ్రమిస్తున్నారన్నారు.అనారోగ్యంతో ఉన్నా, సెలవుపెట్టుకున్నా ఆన్లైన్ పనులు తప్పనిసరిగా చేయాలంటూ అధికారులు హుకుం జారీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో చాలా మంది ఏఎన్ఎంలు బీపీ, షుగర్, బ్రెయిన్ ట్యూమర్, స్పాండెలైటిస్ వంటి వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు.2017%-%18లోనే ఎన్సిడి ప్రోగ్రాం డేటా సమర్పించినా, ఇప్పుడు మళ్లీ కొత్తగా స్క్రీనింగ్ చేయమని అధికారులు ఒత్తిడి తేవడం అన్యాయం అన్నారు. నాణ్యమైన ట్యాబులు, ఇంటర్నెట్ లేక జాప్యం జరిగినా ఏఎన్ఎంలపై వేధింపులు జరుగుతున్నాయని విమర్శించారు.ఆన్లైన్ వర్క్ విషయంలో వేధింపులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఏఐటీయూసీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణ మంజుల, ఇతరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారఅవార్డులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార కార్యక్రమం సెప్టెంబర్ 5 పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎంపీడీవో సందీప్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,మండల విద్యాధికారి గురువారావు నక్క వెంకటమ్మ మరియు నక్క యాదగిరి స్వామి ఆధ్వర్యంలో నడిచే ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ సొసైటీ పక్షాన మాజీ ఎంఈఓ%డ% మాజీ ఎఫ్ ఎల్ ఎన్ అధికారి నర్సింగ్ రావు చౌటుప్పల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శివకుమార్ నేలపట్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బత్తుల గిరిబాబు పంతంగి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు జడ్.పి.హెచ్ చిన్న కొండూరు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ జమీల బేగం జడ్.పి.హెచ్.ఎస్ దేవలమ్మ నాగారం స్కూల్ అసిస్టెంట్ తెలుగు వాస అంజయ్య ప్రాథమిక పాఠశాల కొయ్యలగూడెం పి సుజాత మేడం జడ్.పి.హెచ్.ఎస్ పీపుల్పాడు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ చేరుపెల్లి పద్మ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు( 28 మంది ) రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్స్, కేజీబీవీ మేడం, వివిధ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. గౌరవ ఆర్డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ విద్య అభివృద్ధికి చేపట్టినటువంటి పల్లె నిద్ర కార్యక్రమం,వసతి గృహనిద్ర కార్యక్రమం విద్యాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని దాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులంతా విశేష కృషి చేయాలని కోరడం జరిగింది.ఎంపీడీవో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని అందరూ బాగా కష్టపడి పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని కోరాడు.మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్పిల సహకారంతో సీనియార్టీ ప్రాతిపదికగా కాకుండా పనితీరు ఆధారంగా ఎటువంటి వివాదాలు లేకుండా ఎంపిక చేయడం జరిగిందని తెలపడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులు నమోదులో మన మండలము జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని, అదేవిధంగా ముందు ఉండాలని దానికి పెద్దలు ఆర్డీవో ఎంపీడీవో సహకారాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన నక్క శ్రీనివాస్ ఫౌండేషన్ సేవలు చాలా గొప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు, టీఎస్ యుటిఎఫ్, తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం,టి టి యు యూనియన్, డి టి ఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: మండల పరిధిలోని కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఆటలు పోటీలు ప్రారంభమయ్యాయి. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పోటీలలో దుమ్ముగూడెం మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్, ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలో 6 నుండి 10వ తరగతిలో చదివే విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను జూనియర్, సీనియర్ గ్రూపులుగా విభజించి కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, లాంగ్ జంప్, షాట్ పుట్, వాలీబాల్ వంటి ఆటల పోటీలు నిర్వహించి మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సున్నం సమ్మయ్య, కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు పి. నరసింహారావు, ఎం. మోతీరు, సోమశేఖర్, సర్వేశ్వరరావు, పీఈటీలు, పీడీలు, పాల్గొన్నారు.



## పిసిసి అధ్యక్షునికి మహేష్ కుమార్ కి శుభాకాంక్షలు

## తెలియజేసిన పారిజాతనర్సింహారెడ్డి

తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 8:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలానికి చెందిన.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చికిరింత పారిజాత నర్సింహారెడ్డి.. మాట్లాడుతూ... న్యూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో... తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా టీపిసిసి అధ్యక్షుడు,, ఎమ్మెల్సీ, మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## రోడ్డు నిర్మాణం కై ఐటీడీఏ పిఓ ను కలిసిన గిరిజనులు




వెంకటాపురం సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ :ములుగు జిల్లావెంకటాపురం మండలంలోని సీతారాంపురం గ్రామానికి రోడ్డు, వంతెన నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టి.ఏ.జి.ఎస్) జిల్లా కమిటీ ఐటిడిఎ పీవో చిత్రామిశ్రాకు సోమవారం వినతి పత్రం అందజేసింది. ఇరుప శ్రీను మాట్లాడుతూ గతంలో ఆలుబాక-సీతారాంపురం రోడ్డుతో పాటు పూసువాగుపై కల్వర్ట్ కోసం రూ.3.59 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదని, వర్షాకాలంలో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోడ్డు, వంతెనల లేమితో గర్భిణీలు, జ్వరాలతో బాధపడుతున్న వారు ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రయాణం చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలోని తాగునీటి బావిలో బురద కలిసిపోవడంతో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అధికారులు గ్రామానికి కనీసం రాకపోవడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయని, తక్షణమే చర్యలు తీసుకోవాలని టి.ఏ.జి.ఎస్ కమిటీ డిమాండ్ చేసింది.

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం9 సెప్టెంబర్ 2025



## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్యార్థులను తీర్చిదిద్దాలి

గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన జీఎచ్ఎంలు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ఘన సన్మానంషాద్‌నగర్, సెప్టెంబర్ 9(ప్రజా గొంతుక)ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా దిట్టగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర కోశాధికారి పాండురంగయ్య సూచించారు. గత నెలలో పదోన్నతి పొందిన గణిత ఉపాధ్యాయులు జీఎచ్ఎంలుగా బాధ్యతలు స్వీకరించడంతో పాటు పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల సేవలను గుర్తిస్తూ షాద్‌నగర్ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాండురంగయ్య మాట్లాడుతూ "ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కూడా ప్రతిభావంతులే. వారిని నమ్మకం కలిగిస్తూ, మార్గనిర్దేశం చేస్తే ప్రైవేట్ విద్యార్థుల కంటే మెరుగ్గా రాణిస్తారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపుతూ, వారిని సమాజానికి ఆదర్శప్రాయులుగా తీర్చిదిద్దాలి" అని సూచించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాలలలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు రామకృష్ణ, బాల ప్రసాద్, ప్రదీప్ కుమార్, గణేష్ కుమార్, జనార్ధన్ రెడ్డిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుల కృషిని కొనియాడుతూ, వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాబు చంద్, శ్రీశైలం, ప్రకాష్, తిరుపతి రెడ్డి, వరదా రెడ్డి, సురేందర్ రెడ్డి, రామ మహేశ్వర్, నర్సింలు, చంద్రశేఖర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శారీ బాక్స్ ఫోల్డింగ్ పై ఉచిత శిక్షణ

త్రిశక్తి వనిత గ్రూప్ నిర్వాహకురాలు పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: శారీ తక్కువ సమయంలో ఎలా కట్టుకోవాలో మెలకువలు నేర్చుకోవాలని త్రిశక్తి వనిత గ్రూప్ నిర్వాకురాలు పసుపర్తి జ్యోతి కృష్ణమూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం భగవద్గీత మందిరంలో నవీన బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలు కక్కిరేణి విజయలక్ష్మి సహకారంతో త్రిశక్తి వనిత గ్రూపు సూర్యాపేట వారి ఆధ్వర్యంలో మహిళలకు శారీ బాక్స్ ఫోల్డింగ్ పై ఉచిత శిక్షణను ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు పెద్దలకు శారీ తక్కువ సమయంలో అనుకోకుండా ప్రయాణం చేయాలన్న, కొత్తవారికి శారి ఎలా కట్టుకోవాలో, ఎలా ఇస్త్రిరి చేయాలో ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ సందర్భంగా 50 మంది మహిళలు పాల్గొని శిక్షణ పొందారు.




## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం ఇస్రాజుపల్లి గ్రామంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను ఈరోజు గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ స్థానిక మరియు మండల నాయకులతో కలిసి వారికి కాపీలను అందించడం జరిగింది. గ్రామంలో 20 మంది కి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకుగాను అర్హులైన ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్న గారికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి మాజీ సర్పంచులు చిర్ర గంగాధర్ పురంశెట్టి వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ నాయకులు బైరం రవీందర్ ఓర్పుల లచ్చన్న సాన రవీందర్ ఓర్పుల రవి జలిగామ నరేష్ రాజు లింగంపల్లి భూమయ్య అందె సత్యనారాయణ శ్రీరాముల మల్లన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## టిపి టిఎ ల్ ఎఫ్ జిల్లా అధ్యక్షులుగా జె,నరసింహారావు









జిల్లా నూతన కమిటీ ఎన్నిక ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ సూర్యాపేట నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా జె, నరసింహారావు సోమవారం జరిగిన జిల్లా స్థాయి సదస్సులో ఎన్నికయ్యారు. ఈ కమిటీ లో మొత్తం 21 మంది సభ్యులతో కూడిన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎం.డి. జామియా,కార్యదర్శిగా ఎం. వీరయ్య,కోశాధికారిగా డి. నాగమణి,సహాయ కార్యదర్శిగా బత్తిని శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా జె.ఎస్. బాబు,కమిటీ సభ్యులుగా ఉయ్యాల సుజాత,యు నర్సయ్య మల్లికార్జున్, కిరణ్, శేఖర్, ఉపేందర్ రాజు, కృష్ణ లు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నికల అనంతరం, ప్రైవేట్ రంగ ఉపాధ్యాయుల సమస్యలను ప్రతిబింబించేలా పలు ముఖ్య తీర్మానాలు ఆమోదించారు. ప్రైవేట్ ఉపాధ్యాయుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి ఇది మైలురాయి అవుతుందని కమిటీ భావించింది. ప్రతి ప్రైవేట్ ఉపాధ్యాయునికి హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భద్రత లేకుండా ఎన్నో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని కమిటీ పేర్కొంది. ప్రతి ఉపాధ్యాయునికి సీనియార్టీ ఎన్రోల్మెంట్ తప్పనిసరి చేయాలని తీర్మానించారు. ఇది భవిష్యత్తులో వారి హక్కుల రక్షణకు ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఉపాధ్యాయునికి పింఛన్ కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. తమ వృత్తిజీవితం మొత్తం విద్యకు అంకితం చేసిన ఉపాధ్యాయులకు ఇది గౌరవప్రదమైన సహాయం అవుతుందని నూతన కమిటీ పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేశారు. ప్రభుత్వ రంగ ఉపాధ్యాయులతో పోలిస్తే ప్రైవేట్ రంగ ఉపాధ్యాయులు పలు సమస్యల్లో వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ ఉపాధ్యాయులకు జీతభత్యాలు, పింఛన్, ఆరోగ్య రక్షణ, సామాజిక భద్రత వంటి హక్కులు కల్పించబడుతున్నా, ప్రైవేట్ రంగ ఉపాధ్యాయులు మాత్రం ఈ హక్కుల నుంచి పూర్తిగా వంచించబడి ఉన్నారు. ఈ పరిస్థితులను సరిదిద్దే దిశగా కొత్త కమిటీ కృషి చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.







## కొత్త కొమ్మేపల్లి, షేక్ షఫీ ఆధ్వర్యంలో,జామే మసీదు శాశ్వత నిర్మాణ పనులు ప్రారంభం.

సత్తుపల్లి సెప్టెంబర్ 08, ప్రజా గొంతుక న్యూస్:సత్తుపల్లి మండలం కొత్త కొమ్మేపల్లి జామే మసీదు నిర్మాణ పనులను సోమవారం నాడు ఉదయం 6.30 గంటలకు సత్తుపల్లి పట్టణ ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించడం జరిగింది. స్థానిక సింగరేణి క్వార్టర్స్ సమీపంలో కొమ్మేపల్లి జామే మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ షఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొమ్మేపల్లి జామే మసీదు కమిటీ వారు సత్తుపల్లి పట్టణంలోని అన్ని మసీదు కమిటీ%తీ% అధ్యక్షులను కమిటీల సభ్యులను పట్టణ ముస్లింలను అందరినీ ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ఇస్లాం మత మౌల్వీల తో ఇస్లాం మత ఆచారాల ప్రకారం ప్రత్యేక ప్రార్థనలు జరిపించి మసీదు శాశ్వత నిర్మాణ పనులను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ జామే మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సెక్రటరీ మహ్మద్ కమల్ పాషా,ఎన్టీఆర్ నగర్ కౌసర్ మసీదు కమిటీ అధ్యక్షులు రెహమాన్, వెంగళరావు నగర్ మేరాజ్ మసీద్ కమిటీ అధ్యక్షుడు సలీం మిర్జా బేగ్ రాజీవ్ నగర్ ఆయేషా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్ ఉద్దీన్ , షేక్ సుబానీ, మహ్మద్ అమీర్ జానీ, షేక్ యూసఫ్, షేక్ నాగుల్ మీరా, షేక్ మస్తాన్, షేక్ మధార్, షేక్ ఇస్మాయిల్, షేక్ జావీద్, షేక్ జానీ, షేక్ ఖాదర్ వలీ, షేక్ బాజీ, షేక్ సుబానీ, షేక్ ఖయ్యూం,ఖలీల్,ఆలీం లు,హాఫీజ్ లు,ముఫ్తీలు,ఖారీలు,సత్తుపల్లి పట్టణ ముస్లింలు,కొత్త కొమ్మేపల్లి మసీదు కమిటీ సభ్యులు,ముస్లింలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు



## జన్మదిన వేడుకలలో పాల్గొన్న...

–కొత్తపల్లి ఆంజనేయులు (అంజి), గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు,... మరియు అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,... జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 8( ప్రజా గుంతక):గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు దగ్గర హరిత హెూటల్ నందు పిఎన్ఆర్ జగదీష్ కుమారుడి జన్మదిన వేడుకలలో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు (అంజి) మరియు అల్లంపూర్ మార్కెట్ యాడ్ చైర్మన్ దొడ్డప్ప హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. వీరి వెంట ఎస్ వి ఆర్.రాజు యాదవ్, వంట భాస్కర్, జర్నలిస్ట్ రామాంజనేయులు, మధు ముదిరాజ్, నెంబర్ నరసింహ, బబ్లు ఉన్నారు.



## ప్రతి ఒక్కరికి అందుబాటులోకి ఆరోగ్య ఆర్థిక భద్రత

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ పట్టణ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దసరా మరియు దీపావళి కానుకగా జీవిత%డ% ఆరోగ్య బీమా ప్రీమియంపై జి ఎస్ టి రద్దు చేస్తూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకొచ్చారు అని ఆమె అన్నారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ మాట్లాడుతూ 5 శాతం తగ్గిన జి ఎస్ టి తో పేదోడికి నిత్యవసరాలు ఎలాంటి పన్ను లేకుండా అందుతాయి అని అన్నారు అదేవిధంగా మండల పార్టీ మాజీ అధ్యక్షులు రీక్కల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల చైతన్య రథానికి లైఫ్ సైకిల్ బంధానికి భారీగా జి ఎస్ టి తగ్గించారు. అని అన్నారు. భారత ప్రజలకు ఈ యొక్క సడలింపు ప్రక్రియ ప్రవేశపెట్టినందున భారత ప్రజలు హర్షాతిరేకాలు ప్రదర్శిస్తూ శుభాభివందనాలు తెలియజేస్తూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ మాజీ జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆలే చిరంజీవి కట్ట కృష్ణ ఉడుగు యాదయ్య గౌడ్ ఉడుగు వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య గోషిక పురుషోత్తం కడవేరు పాండు బుడ్డ సురేష్ ఊదరి రంగయ్య ఎల్లంకి పాండు శివప్రసాద్ పి.శ్రీనివాస్ రెడ్డి వి.రమాకాంత్.లింగస్వామి రాజపేట అశోక్ ఎ.మల్లేశం కె కొండల్ పి. శేఖర్ రెడ్డి ఎ.జగన్ రాజశేఖర్ రామాచారి దామోదర్ రెడ్డి కె.శేఖర్ శ్రీశైలం భాస్కర్ వెంకట్ రెడ్డి వి.భాను ప్రకాష్ బి. దాసు టి . నరసింహ ఎ .బి. మహేష్ సత్యనారాయణ బి.లింగస్వామి మరియు మొయినుద్దీన్ సీనియర్ లీడర్లు బూత్ అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఐసిసి ఇంచార్జ్, మీనాక్షి నటరాజన్మీనాక్షి నటరాజన్ ను, మర్యాదపూర్వకంగా,కలిసిన ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి సెప్టెంబర్ 8, ప్రజా గొంతుక న్యూస్:హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో సోమవారంటీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం ముగిసిన అనంతరం గాంధీ భవన్ లో ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ని మర్యాద పూర్వకంగా ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కలిసారు. ఈ భేటీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాన్సీ రెడ్డి గారు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఇందిరమ్మ వీళ్లకు భూమి పూజ చేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అప్నా బజారు లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కానుక్కుర్తి భాగ్యమ్మ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వారికి ఈ రోజు భూమి పూజ చేసి ప్రొసీడింగ్ కాపీ అందచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శి సదానందం, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామరపు శిరీష రాము, కదురు సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

# తక్షణమే బడంగ్పేట్ నీటి సమస్యను పరిష్కరించాలి



ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన బడంగ్పేట్ అధికారులు %-% బీజేపీ తీవ్ర ఆగ్రహం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఉన్న అండర్‌గ్రౌండ్ వాటర్ ట్యాంక్ రంధ్రం గ్రామ ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెట్టింది. పాఠశాల విద్యార్థులు అన్నం తిన్న తర్వాత అదే రంధ్రం నుండి వచ్చిన నీళ్లతో చేతులు, ఎంగిలి ప్లేట్లు కడుగుతున్నారు. ఇదే ట్యాంక్ నీటిని గ్రామ ప్రజలకు తాగునీటిగా సరఫరా చేస్తున్నారు. దీంతో మొత్తం బడంగ్పేట్ ప్రజలకు వ్యాధులు వ్యాపించే తీవ్ర ప్రమాదం తలెత్తుతోంది. ఈ భయంకరమైన పరిస్థితిని ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్, డి.ఈ, శానిటేషన్ అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎవరూ పట్టించుకోలేదు. మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా సమస్య పెద్ద ఎత్తున బయటపడినా, అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారు. ప్రజల ఆరోగ్యంపై ఇంతటి నిర్లక్ష్యం చూపడం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించడం గౌరవనీయమైన పదవుల్లో కూర్చున్న అధికారులపై మచ్చతెచ్చే వ్యవహారం. ఈ కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. తాత్కాలికంగా బీజేపీ నాయకులు స్వయంగా జాలితో ఆ రంధ్రాన్ని కప్పి మూసివేశారు. ఈ సందర్భంలో రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి మాట్లాడుతూ %-% "ప్రజల ఆరోగ్యంపై ఇలా నిర్లక్ష్యం ప్రదర్శించడం అసహ్యం. అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే బీజేపీ ఊరుకోదు. సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి, పాఠశాల ముందు భారీ స్థాయిలో ధర్నా చేస్తాం" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ స్పష్టంగా హెచ్చరిస్తోంది %-%తక్షణమే బడంగ్పేట్ నీటి సమస్యను పరిష్కరించాలి కలుషిత నీటి సరఫరాను ఆపి, ట్యాంక్ రంధ్రాన్ని శాశ్వతంగా మూసివేయాలి ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలిలేకపోతే %-% ప్రజల ప్రాణాలను రక్షించడానికి అవసరమైతే ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తామని బీజేపీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి మాజీ కార్పొరేటర్ గౌరా రమాదేవి శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కుంటి భాస్కర్ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అగ్గిసెట్టి సైదులు ప్రవీణ్ గౌడ్ బంగారు సాహిల్ ముదిగొండ అశ్విన్ బంటి తదితరులు పాల్గొన్నారు




# కందుకూర్ లో జరిగే వికలాంగుల చేయూత పెన్షన్ దారులపోరుబాట

ఎమ్మార్పీఎస్ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో పోరుబాటకు సిద్ధమైన వికలాంగులు వితంతువులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 08:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో.. వికలాంగుల మరియు చేత పెన్షన్ దారుల పోరుబాటకు.. మహేశ్వరం మండల కేంద్రం కల్వకోల్ గ్రామం నుంచి మరియు ఆకన్ పల్లి, గట్టుపల్లి, నుండి పెద్ద ఎత్తున మహేశ్వరం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పక్కనే రవి మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు విత్తంతులు వికలాంగులు కందుకూర్ లో జరిగే సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు ఈ యొక్క కార్యక్రమంలో బక్కని సత్తయ్య, కొండని వెంకయ్య, బ్యాగరీ నరసింహ, ఎర్ర లక్ష్మయ్య, బడసు మల్లమ్మ, గూడపు జంగమ్మ, తదితరులు ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది



# పబ్బు శివ ఆత్మకు శాంతి చేకూరాలి

ఉబ్బు వెంకటయ్య పబ్బు రాజు ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో 14 వార్డులో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ అన్న పబ్బు శివ సోమవారం రోజు స్వర్గస్తులైనారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని కోరిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మరియు మునుగోడు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ గౌస్ ఖాన్ మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ సందగల విజయ్ సతీష్ గౌడ్ బొడిగె అరుణ బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగదాల రమేష్ గౌడ్ బత్తుల విప్లగౌడ్ బొంగు జంగయ్య గౌడ్ ధర్మకర్త వర్కాల వెన్నెల రవి గౌడ్ వీరమల్ల సత్తయ్య గౌడ్ వర్కాల రాము గౌడ్ తూర్పునూరి లింగస్వామి గౌడ్ వస్తాం గంగా రాములు తదితరులు పాల్గొన్నారు.



# కల్వకుర్తి ప్రభుత్వ పాఠశాలలో డీఈఓ ఆకస్మిక తనిఖీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :- కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు స్వయంగా గణితం బోధించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాసామర్థ్యాలను పరిశీలించిన ఆయన, గణితంపై భయం తొలగించేలా పలు అంశాలను సులభంగా వివరించారు. డీఈఓ స్వయంగా పాఠాలు బోధించడంతో విద్యార్థులు శ్రద్ధగా విన్నారు. తరగతి గదిలో కొంతసేపు గడుపుతూ వారికి ఉత్సాహాన్ని నింపారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని, సబ్జెక్టుల్లో వెనుకబడిన వారికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని రమేష్‌కుమార్ ఆదేశించారు.

# కొయ్యలగూడెం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ కొయ్యలగూడెంఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న కరుణశ్రీ ఎస్ఏ ఇంగ్లీష్ మరియు ఎన్ దేవకమ్మ ఎస్ఏ సోషల్ మరియు ఎండి కాజా క్రాఫ్ట్ ఇన్స్ట్రక్టర్ గారుమండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు వీరికి చౌటుప్పల్ ఎంపీడీవో ఆఫీస్ లో జరిగిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కార్యక్రమంలో ఆర్డిఓ ఎంపీడీవో మరియు ఎంఈఓ గురువారావ్ చేతులు మీదుగా ఈ అవార్డును అందుకున్నారు ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాల్వాది దుర్గయ్య మరియు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కంబాలపల్లి శ్రీను ప్రధాన కార్యదర్శి ఎస్ పరమేశం మరియు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# అఖిల పక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి పత్రం అందజేత

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల మండలంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులకు ప్రభుత్వం ఆసరగా అందజేస్తున్న పింఛన్లు (ఐరిస్) కంటి గుర్తింపు సరిగా రావడం లేదు అని కారణం చూపుతూ రెండు మూడు నెలలకు ఒకసారి ఇవ్వడం లేదు తద్వారా వృద్ధులు పెన్షన్ దారులు అందరూ ఆర్థికంగా చాలా అవస్థలు పడుతున్నారు దయచేసి ఎంపీడీవో చొరవ తీసుకొని పెన్షన్ దారుల కుటుంబ సభ్యులవారి సంతకం తీసుకొని వారికి పెన్షన్ అందజేసి వారికి న్యాయం చేయవలసిందిగా కోరుతు చౌటుప్పల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మండలం లోని అఖిలపక్ష రాజకీయ నాయకులు బిజెపి అధ్యక్షులు కైరం కొండ అశోక్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య బి ఎస్ పి అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్ నాయకులు ఢిల్లీ మాధవ రెడ్డి చిన్నం బాలరాజు కత్తుల పరమేష్ జింకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




# పోరెడ్డి సుజాత రెడ్డి కి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ కొయ్యలగూడెం లోని ప్రాథమిక పాఠశాల గణిత శాస్త్రం ఉపాధ్యాయురాలు పోరెడ్డి సుజాత రెడ్డి మేడం కి యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయ్యారు. ఇలాంటి ఉపాధ్యాయురాలు కోయిలగూడెంలో ఉండడం ఎంతో గర్వకారణం. అలాగే ఎప్పుడూ పిల్లలకు చదువులే కాకుండా తన పిల్లలకు క్రమశిక్షణలో ఉండే విధంగా కూడా ముందుండి తన బాధ్యత నిర్వహిస్తున్నారు. అలాగే స్కూల్ కి మరియు పిల్లలకి అవసరాలను గ్రామ ప్రజాప్రతినిధులకు తెలిపి పిల్లలకు గాని స్కూలుకి గాని ఎంతో సహాయం చేస్తున్నారు అలాంటివారికి ఇలాంటి ఎన్ని అవార్డులైనా తక్కువే. ఇలాంటి టీచర్స్ ప్రతి ఒక్క ఊర్లో ఉండి పిల్లలకి చదువులే కాకుండా క్రమశిక్షణలో నేర్పించే ఉపాధ్యాయులు చాలా అరుదుగా ఉంటారు. అలాగే స్కూల్ సిబ్బంది మరియు పిల్లల తల్లిదండ్రులతో మేడం ని సన్మానించడం జరిగింది. అలాగే కోయిలగూడెం గ్రామ ప్రజల అందరి తరపు నుంచి సుజాత మేడం కి ధన్యవాదాలు. అందులో భాగంగా స్కూల్ ప్రిన్సిపల్ యాదయ్య మరియు నగేష్ సార్ మిగతా ఉపాధ్యాయురాలు అందరూ పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం9 సెప్టెంబర్ 2025

# అల్లాపురంలో 150000 కు లడ్డు ను చేజిక్కించుకున్న నల్లపద్మయాదిరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామంలో గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రుల శోభయాత్ర అల్లాపురం లో మహిళలు చిన్నపిల్లలు యువకులు అంగరంగ వైభోగంగా నిర్వహించడం జరిగినది. ఇట్టి గణేష్ ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున లడ్డు వేలంలో అత్యధికంగా పెద్ద లడ్డు 1,50,000/- రూపాయలకు నల్ల పద్మ యాదిరెడ్డి కైవసం చేసుకున్నారు.మరియు చిన్న లడ్డు 55,000/- రూపాయలకు రాసాల మౌనిక మహేందర్ యాదవ్ కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ. మరియు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి




ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఆదివాసి చట్టాలను,1/59,1/70 చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా జాయింట్ సెక్రెటరీ సోందే మల్లు దొర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం మండల తహసిల్దార్, ఎంపీడీవోకి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోందే మల్లు దొర మాట్లాడుతూ ఏజెన్సీలో ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు, భూముల క్రయవిక్రయాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కూరం బోశ్రయ్య, కొరస రామచంద్రయ్య, కాక సురేష్, సందీప్, కొర్స రంగయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానసిక బాధతో వ్యక్తి మృతి



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం శంకరావుపేట గ్రామానికి చెందిన గోలి రాజేందర్ తండ్రి చిన్న గంగారం వయసు 64 సంవత్సరాలు అనునతని భార్య గత ఎనిమిది సంవత్సరాల క్రితం చనిపోగా అప్పటినుంచి అతడు మానసికంగా కుమిలి పోయినాడు. దానికి తోడు అప్పుల బాధతో అతనికున్న నాలుగు ఎకరాల భూమిని అమ్మి నాడు. అదేవిధంగా గత సంవత్సరం క్రిందట అతని కొడుకుకు గుండె ఆపరేషన్ అవ్వగా అతడు ఇంటి వద్దనే ఉంటున్నాడు. తన కుటుంబ పరిస్థితిని, తన భార్య ను తలుచుకుంటూ మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది నిన్న అనగా తేదీ 7.9. 2025 రోజున రాత్రి తన ఇంటిలో గడ్డి మందు త్రాగగా జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మరణించినాడు. అతని కొడుకు ఆయన గోలి బాలకృష్ణ యొక్క ఫిర్యాదు మేరకు ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.



# రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం

వలిగొండ సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎలక్షన్ కమిటీ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ లిస్టు మరి పోలింగ్ కేంద్రాల పై రాజకీయ నాయకుల అభిప్రాయాలు సూచనలు తీసుకోవడం జరిగిందని వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు అధికారులు సిబ్బంది తదితరు పాల్గొన్నారు

# బుగ్గారం మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ







జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కొడిమ్యాల రాజన్న పోచమ్మ కమిటి చైర్మెన్ మసర్తి నర్సయ్య, దసర్తి పోసన్న, నగునూరి వెంకన్న నక్క శంకర్ , ఆది జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రాగ్రహణాన్ని వీక్షించిన 13 సంవత్సరాల బాలుడు



ప్రజగొంతుక న్యూస్ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టీ మండల పరిధిలోని తడకల్ గ్రామంలో పాటిల్ దీక్షిత్ అనే ఓ బాలుడు టెలిస్కోప్ సహాయంతో సంపూర్ణ చంద్రగ్రహణాన్ని విక్షించాడు అనంతరం అతను మాట్లాడుతూ ఇలా గ్రహణాన్ని చూడడం చాలా ఆనందాన్ని నిపిందని పేర్కొన్నాడు

# కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కుటుంబానికి చైర్మన్ డోలి - చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ



ప్రజాగొంతుక/ కేసముద్రం/ సెప్టెంబర్/8 మహబూబాబాద్ పట్టణానికి చెందిన %జూవీ% జిల్లా కార్యదర్శి, మహబూబాబాద్ మాజీ సర్పంచ్ సాదుల శ్రీనివాస్ మాతృమూర్తి సాదుల రామ నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి రామ నర్సమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపి శ్రీనివాస్ కి మనోధైర్యాన్ని కల్పించారు మహబూబాబాద్ %జీూజ% చైర్మన్ డోలి సత్యనారాయణ మరియు కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కార్యక్రమంలో ఏబీఎన్ నవాబ్,అశోక్, గుణగంటి మోహన్, చాగంటి శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.


# మానసిక బాధతో వృద్ధురాలు మృతి



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామానికి చెందిన ఉప్పు మల్లవ్వ భర్త లచ్చయ్య వయసు 80 సంవత్సరాలు కుల%శీ%.మున్నూరు కాపు అనునామే గత 5,6 సంవత్సరాలు నుండి కడుపులో మంటతో బాధపడుతుండెను. ఎన్ని ఆస్పత్రులు తిరిగినా నొప్పి తగ్గలేదు.తీవ్రమైన కడుపులో మంటను భరించలేక ఈరోజు ఉదయం బయటికి వెళ్లేస్తానని తన కోడలికి చెప్పి వెళ్లినది. మధ్యాహ్నం అయినా ఇంటికి రాకపోయేసరికి ఆమె ఆచూకీ గురించి చుట్టుప్రక్కల వెతకగా గ్రామ శివారులోని తుమ్మనపల్లి రామకృష్ణయ్య గారి వ్యవసాయ బావి దూకి ఆత్మహత్య చేసుకుని చనిపోయినది. తన కొడుకు అయినా ఉప్పు రాజిరెడ్డి తండ్రి లచ్చయ్య యొక్క ఫిర్యాదు మేరకు యాస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రులు కల్వకుంట్ల,గంగుల

# గుంటకండ్ల తదితర ప్రముఖులతో కలిసి అల్లు కనకరత్నంకు నివాళులు



ప్రజా గొంతుక /హైదరాబాద్/ సెప్టెంబర్ /28బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు గంగుల కమలాకర్,గుంటకండ్ల జగదీష్ రెడ్డిలు స్వర్గీయ అల్లు కనకరత్నం చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళు లర్పించారు.సుప్రసిద్ధ హాస్య నటుడు దివంగత అల్లు రామలింగయ్య సతీమణి, మెగాస్టార్ చిరంజీవి అత్త,ప్రముఖ నిర్మాత అరవింద్ మాతృమూర్తి కనకరత్నం ఆగస్ట్ 30వతేదీన మృతి చెందగా,దిశదిన కర్మకాండ జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది.ఈ కార్యానికి బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్, ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు కమలాకర్, జగదీష్ రెడ్డిలు హాజరై ఆమె చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.దివంగత కనకరత్నం కుమారుడు అరవింద్,మనవళ్లు అర్జున్, శిరీష్ తదితర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# టీ.జే.ఎం.యు చర్ల మండల అధ్యక్షులుగా తోటపల్లి రమణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కరిమెమెల్ల శంకర్ సోమవారం చర్ల మండల అధ్యక్షులుగా తోటపల్లి రమణను మరియు చర్ల మండల ప్రధాన కార్యదర్శిగా పొగాకు మహేష్ ను నియమించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అభివృద్ధికి మరియు సభ్యుల సమస్యలపై ,సంక్షేమం కోసం పాటుపడతారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టీజేఎంయు వ్యవస్థాపకులు ఐ ప్రభాకర్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కరిమెల్లశంకర్ ను అభినందించారు.

# ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని ఎలెక్టోరల్ జాబితాను రూపొందించాలి అదనపు కలెక్టర్




వనపర్తి ప్రజా గొంతుక సెప్టెంబర్ 08

త్వరలో జరుగబోయే ఎంపీటీసీ/జడ్పీటీసీ సాధారణ ఎన్నికల నిర్వహణకు తప్పులు లేని ఎలెక్టోరల్ జాబితా రూపొందించేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు.సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. త్వరలో జరుగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సెప్టెంబర్ 6న ముసాయిదా ఎలెక్టోరల్ రోల్ ప్రకటించడం జరిగిందని, ఓటరు జాబితాను అని గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. సెప్టెంబర్ 6 నుండి 8వ తేదీ వరకు ప్రకటించిన ఎలెక్టోరల్ రోల్ పై అభ్యంతరాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం కల్పించడం జరిగింది. రాజకీయ పార్టీలు తాము పరిశీలించిన ఓటరు జాబితాలో కానీ, నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలు, లొకేషన్లలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని సూచించారు. సెప్టెంబర్ 9న ఫిర్యాదులు పరిష్కరించి సెప్టెంబర్ 10న తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లా లో ఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వహణకు ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం 382295 మంది ఓటర్లు ఉన్నారని, అందులో పురుషులు 190068 ఓటర్లు కాగా మహిళలు 192223 ఇతరులు 4 మంది ఉన్నారు. జిల్లాలో 133 మంది ఎంపీటీసీలు, 15మంది జడ్పీటీసీల ను ఎన్నుకోవడం జరుగుతుందని ఇందుకోసం 268 గ్రామ పంచాయతీలు, 2436 వార్డులు, 283 లొకేషన్లలో 657 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఏపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. మొదటి విడతలో వనపర్తి నియోజకవర్గంలోని 8 మండలాలు, రెండవ విడతలో జిల్లాలోని మిగిలిన 7 మండలాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిపారు.సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడుతూ ముసాయిదా ఓటరు జాబితాలో 1370 మంది రెండు చోట్ల ఓట్లు ఉన్నవిగా గుర్తించడం జరిగిందని, అదేవిధంగా ఇప్పటివరకు 800 వరకు చనిపోయిన వారి పేర్లు గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణ లోపు డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి పేర్లు తొలగించి శుద్ధమైన ఎలెక్టోరల్ రోల్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ తమకు ముందుగానే ఓటరు జాబితా ఇవ్వాలని, అదేవిధంగా సమావేశం మినిట్స్ కాపీని అందజేయాలని కోరారు.జడ్పీ సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ రామ మహేశ్వర్ రెడ్డి, రాజకీయ పార్టీల నుండి బిఆర్ఎస్ నుండి గట్టు యాదవ్, బిజెపి నుండి డి నారాయణ, సిపిఐ ఎం నుండి ఎండి జబ్బార్, ఎంఐఎం నుండి ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఉత్తమఉపాధ్యాయులను ఘనంగాసన్మానించిన...

డీఈవో సిరాజుద్దీన్.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. ఉపాధ్యాయదినోత్సవం సెప్టెంబర్,05నుపురస్కరించుకొని జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార అవార్డులకు ఎంపికైన,ఉత్తమఉపాధ్యాయులకార్యక్రమాన్ని జిల్లావిద్యాశాఖఅధికారి సిరాజుద్దీన్ఆధ్వర్యంలో తనకార్యాలయంలోఘనంగా నిర్వహించడం జరిగింది.అందులోభాగంగానేఇటిక్యాలమండలం నుండి ఉత్తమఉపాధ్యాయులుగాఎంపికైన,శంకరప్ప,స్కూల్అసిస్టెంట్ జిల్లా పరిషత్,హైస్కూల్(మునగా)సురేష్,బాబుఅప్పర్,ప్రైమరీస్కూల్(షాబాద)బి.వినోద్,కుమార్ ప్రైమరీస్కూల్(ఛాగాపురం)లనుజిల్లావిద్యాశాఖ అధికారి సిరాజుద్దీన్, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతులమీదుగాశాలువాపూలమాలలతోమెమెంటో ప్రశంసా పత్రాలను అందజేసిఘనంగాసత్కరించారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సి ఆర్ పిలసహకారంతో సీనియార్టీ ప్రాతిపదిగగా కాకుండా,ఉపాధ్యాయుల పనితీరు ఆధారంగా ఎటువంటి వివాదాలు లేకుండాఉత్తమఉపాధ్యాయ అవార్డులకు వీరిని ఎంపిక చేయడం జరిగిందనిడిఇఓసిరాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్,రెడ్డిమాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ విద్యఅభివృద్ధికిచేపట్టినటువంటిపల్లెనిద్రకార్యక్రమం మరియు వసతి గృహనిద్ర కార్యక్రమం మవిద్యాభివృద్ధికిఎంతోదోహదపడినాయని,ఈ కార్యక్రమాలను, ఉప ఫాధ్యాయులంతాఆదర్శంగాతీసుకునివిద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేసివిద్యార్థులనుఉత్తమపౌరులుగాతీర్చిదిద్దాలనిఈసందర్భంగాఉత్తమఅవార్డులకుఎంపికైన ఉపాధ్యాయులకుఆయనతనసూచనలు,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులుగడ్డంకృష్ణారెడ్డి, ఉమ్మడిజిల్లాపరిషత్ మాజీ చైర్మన్,బండారి భాస్కర్,గట్టుమాజీఎంపీపీ జే విజయ్ కుమార్, తదితరులుపాల్గొన్నారు

# సమాధాన్ ను సన్మానించిన వనపర్తి గణపతి ఉత్సవ కమిటీ



వనపర్తి ప్రజా గొంతుక సెప్టెంబర్ 08 వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల దగ్గర ప్రతిష్టించిన మహా గణపతి లడ్డు ను వేలం పాటలో 8లక్షలకు దక్కిచుకున్న సమాదాన్ ను సోమవారం పట్టణ గణపతి ఉత్సహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా పట్టణ గణపతి ఉత్సహ కమిటీ అధ్యక్ష కార్యదర్శి లు బొల్లంపల్లి నగేష్, గట్టు వెంకన్న లు మాట్లాడుతూ సమాదాన్ అనే వ్యక్తి ఇప్పటి వరకు గణపతి విగ్రహాల దగ్గర నిర్వహించిన వేలం పాట లో 16 సార్లు లడ్డు ను దక్కించుకుని తన భక్తి భావాన్ని చాటుకున్నారని వారు కొనియాడారు వనపర్తి పట్టణంలో మొదటి సారిగా పాలిటెక్నిక్ కళాశాల దగ్గర 21 అడుగుల భారీ గణనాథున్ని విగ్రహన్ని ప్రతిష్టించడం జరిగిందన్నారు. వినాయకుని విగ్రహం దగ్గర నిష్టతతో 11 రోజల పాటు గణపతి హెూమం, గోమాత హెూమం చేశామన్నారు పట్టణంలోని భక్తులు, ప్రజలు విఘ్నేశ్వరుని దర్శించుకో వడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారని వారు చెప్పారు. మహా గణపతి నిమజ్జనం కు ముందు 31 కిలోల లడ్డు ను వేలం వేశామని వారు తెలిపారు. చాల మంది భక్తులు వేలం పాటలో లడ్డు ను దక్కించుకునేందుకు పోటీ పడ్డారని వారు వివరించారు. వెలం పాటలో గట్టు శశి 7లక్షల 50 వేల వరకు లడ్డు వేలం పాటలో పోటీ పడ్డారని వారు వెల్లడించారు. అయితే, సమాదాన్ 8 లక్షల 1 వెయ్యి 116 లు పాడి గణపతి లడ్డు దక్కించుకున్నారని వారు చెప్పారు. గణపతి నాథునిపై సమాదాన్ కు ఉన్న భక్తి ని కొనియాడుతూ అతని ఇంటికి వెళ్లి భార్యభర్తలను శాలువా తో సన్మానించి, పూల మాలలతో సత్కరించామని వారు చెప్పారు. సమాదాన్ కుటుంబం అష్టఐశ్వర్య లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఎల్లప్పుడు ఆ గణపతి దేవుని ఆశీర్వాదం ఉంటుందని భావిస్తున్నామని వారు చెప్పారు. ఇదే భక్తి భావాన్ని సమాధాన్ కొనసాగించాలని, అందుకు భగవంతుని కృప ఉండాలని వారు తెలిపారు. గణపతి నిమజ్జనోత్సవం లో పాల్గొన్న వారందరికి పట్టణ గణపతి ఉత్సహ కమిటీ తరుపున వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సన్మాన కార్య క్రమంలో గణపతి ఉత్సహ కమిటీ సభ్యులు ఆర్ బి రవిసాగర్, వెంకటేశ్, ఉప్పల బాస్కర్, కమతం చెన్నయ్య, రాము, నరేష్, శ్రీ కాంత్, శరత్, సంగార్కార్, శివ, బాల ప్రతాప్ తదితరులు ఉన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించండి

చౌటుప్పల్ ఆర్ డి వో కు వినతి పత్రం అందజేసిన సీపీఐ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీఓ ను కలిసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు రైతుకు సరిపడ యూరియాను సరఫరా చేసి యూరియా కొరత లేకుండా చేయాలని తెలిపారు అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని కోరారు.చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని త్వరగా పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.మునిసిపల్ పరిధిలోని సర్వీస్ రోడ్లను త్వరగా పూర్తిచేయాలని కొరారు.ఈ కార్యక్రమంలో పగిళ్ల మోహన్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపల్ సీపీఐ కార్యదర్శి ,పిల్లి శంకరయ్య కొండూరు వెంకటేష్ టంగుటూరి రాములు ఉడత రామలింగం దొడ్డి నరసింహ రోశనగారి అంజయ్య ,ఉబ్బు సుదర్శన్ దాసరి యాదయ్య దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంథని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ, అంబర్ కిషోర్ ఝా.



ప్రజా గొంతుక న్యూస్ /మంథని/రిపోర్టర్ నూక రాందాసు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం రోజున మంథని పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ భౌగోళిక పరిస్థితులు, సిబ్బంది పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి రికార్డ్ లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పెండింగ్ కేసులపై సీపీ ఆరా తీయడంతో పాటు నేరాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలను సీఐ రాజు, ఎస్ఐ రమేష్ ని అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించాలని, గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.



# ఉపాధ్యాయ వృత్తి పవిత్ర మైనది

మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ వృత్తిలో అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం. బండవేలికిచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల వరలక్ష్మి.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవేలికిచర్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాల వరలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా నిర్వహించినారు.మొదట అధ్యాపక బృందంతో సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాల వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకంలో పాఠాలే కాదు,తమ నిత్య జీవితంలో నేర్వాల్సిన గుణపాఠాలు కూడా నేర్చుకోవాలంటే గురువు వద్దకు తప్పకుండ చేరాలని అన్నారు.ఏ వృత్తికి లేని ఇతివృత్తం ఉపాధ్యాయ రంగానిదని కొనియాడారు.ఏ వ్యక్తికి లేని శిష్యకోటి పరివృత్తం కేవలం ఉపాధ్యాయునికి మాత్రమే సొంతమైనదని తెలిపారు.ఈ లోకంలో తండ్రీకొడుకుల సంబంధం, అట్లాగే భార్యా భర్తల,తల్లీ కొడుకుల సంబంధం వలె గురు శిష్య సంబంధం కూడా స్థిరమైనది,పవిత్రమైనదని పేర్కొన్నారు.గురువు శిష్యునికి విద్యాబుద్ధులను నేర్పించడమే కాకుండా అతడు,ఆమె తనను మించిపోయేంతగా అభివృద్ధి చెందాలని కోరుకుంటారు.తన శిష్యులు ఆకాశమే హద్దుగా ఎదగాలని,చివరకు తాను కూడా శిష్యుని చేతిలో పరాజయం పొందేంతగా శిష్యుని శ్రేయస్సును గురువులు ఎల్లప్పుడూ కోరుకుంటారు గురువులని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండి పాఠశాలకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది ఉన్నారు.